చందా వివరాలు

ఆదివారం వారపత్రిక

సంవత్సరానికి చందా రు 6-0-0 — అర్ధసంవత్సరం చందా రు 3-8-0

దినపత్రిక, ఆదివారంతో కలిసి—
సంవత్సరానికి రు 26-0-0
అర్ధసంవత్సరం 13-8-0
3 మాసాలకు 6-12-0

ఆదివారం సంచికగాక—
సంవత్సరానికి రు 20-0-0
ఆరుమాసాలకు 10-4-0
3 మాసాలకు 5-4-0

Reg No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

316233

Founder, K. NAGESWARA ROW

Vol 31. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 18-1-1945 No, 256

జర్మనీపై రష్యన్ సేనల అంతిమ విజృంభణ

దాదాపు 250 సోవియెట్ దళాల ప్రయోగం

మహాప్రవాహంమాదిరిగా గంటగంటకూ అదనపు బలాల రాక!

మాస్కో, జనవరి 17: వైట్‌రష్యాలో సోవియట్ సేనలు జనవరి 14 వ తేదీన కొత్తముట్టడి ప్రారంభించినవని మార్షల్ స్టాలిన్ ప్రకటన తెలియజేస్తున్నది. వార్సాకు దక్షిణంగా విస్తులానది పడమటిఒడ్డున అపారమైన ఫిరంగిదళాల సహాయంతో ఈ దాడి ప్రారంభమైంది. ఎంతో పెడబ్బుగా విస్తరించివున్న జర్మన్ రక్షణశ్రేణులను రష్యన్‌బలాలు ఛేదించినవి. మూడురోజుల వ్యవధిలో సోవియెట్ సేనలు దాదాపు 75 మైళ్లు పడివిగల రంగంలో 37½ మైళ్లలోతుకు దూచుకుపోగలిగినవి.

తూర్పుప్రష్యాలో రష్యన్‌సేనల విజృంభణ

తూర్పుప్రష్యాలో కూడా రష్యన్ సేనలు భయంకరంగానే విజృంభిస్తున్నవి. సరిహద్దుకు 13 మైళ్లు దూరంలోవున్న ఫ్లాస్‌బర్గ్ రష్యనులవశమైందని జర్మన్ ప్రకటన. వార్సాకు, తూర్పుప్రష్యాకు మధ్యవున్న జర్మన్ రక్షణలలో రష్యన్ సేనలు పెద్దగండ్లు కొట్టినవి.

250 రష్యన్ సైనికదళాల ప్రయోగం?

మార్షల్ స్టాలిన్ తూర్పురంగంలో దాదాపు 250 రష్యన్ సైనికదళాలను ప్రయోగించాడని జర్మనుల అంచనాలవల్ల తెలుస్తున్నట్లు లండన్‌నుంచి రాయిటర్ మిలిటరీవిలేఖరి వ్రాస్తున్నాడు. పరిస్థితి విషమించి పోతున్నది. కాబట్టి ఇక తాము ఎలాగూ తట్టుకోలేమని ఊహించి రష్యన్ సైనికబలాన్ని జర్మనులు అతిశయంగా చెప్పివుండవచ్చు.

వార్సాకు దక్షిణంగా ముందుకు పొచ్చుపోతున్న జర్మన్‌బలాల మధ్యదూరం ఇప్పుడు 45 మైళ్లు మాత్రమే. ఈ రెండుస్థానాలు కలసిపోయినట్లయితే, జర్మనులు రష్యన్ సేనలను ఇక్కడ 100 మైళ్లరంగంలో ఎదుర్కొనవలసి వస్తుంది. పశ్చిమదిశన 500 మైళ్ల నిడివిగల రంగంలోవున్న మిత్రసైనిక బలంకంటే ఎక్కువ రష్యన్ సైనికబలాన్ని జర్మనులు ఇక్కడ ఎదుర్కొనవలసి వస్తున్నది.

ఇది రష్యన్‌సేనల ఆఖరుముట్టడే!

తూర్పుదిశన జర్మన్‌శ్రేణి స్వరూపంలేకుండా ఛిన్నాభిన్నం చేసివేయాలన్నదే రష్యన్ సేనల కొత్త విజృంభణలో స్టాలిన్ సంకల్పమని జర్మన్ మిలిటరీ వ్యాఖ్యాత కెప్టెన్ లడ్విగ్ సెర్టోలియస్ వ్రాస్తున్నాడు. ఇది మార్షల్ స్టాలిన్ తుదిముట్టడి అనడానికి ఎట్టిసందేహమూ లేదు ఇతడి అభిప్రాయం.



అట్లాంటిక్ ప్రణాళికప్రసక్తి

కామన్సుసభలో బ్రిటిష్ ప్రధాని ప్రకటన

భారతస్వాతంత్ర్య ఉద్యమంగూర్చి లండన్‌పత్రికలో విమర్శ

లండన్, జనవరి 16: అట్లాంటిక్ ప్రణాళిక ప్రస్తావన నేడు కామన్సుసభలో వచ్చింది. కార్మికసభ్యుడు రైస్‌డేవిస్, ఇటీవల రూజ్‌వెల్టు గావించిన ప్రకటన మూలంగా ఈ ప్రణాళికనురించి కొన్ని అపోహలు కలిగాయనీ, వాటిని తొలగించడానికి ఏవైనా ప్రకటన చేస్తారా అని బ్రిటిషు ప్రధానిని ప్రశ్నించాడు.

అలాంటి అపోహ లేమీ కలిగినట్లు తాను గమనించలేదనీ, 1941 లో అట్లాంటిక్ ప్రణాళిక ఏరీతిగా చలామణిలో వున్నదో ఈ నాడు అలాగే వుందని 22 డిసెంబరు నేదిన రూజ్‌వెల్టు గావించిన ప్రకటనను గమనించానని జవాబుచెప్పినాడు. అయితే వెస్వెటనే ఆ ప్రణాళిక లక్ష్యాలన్నింటినీ సాధించలేకపోవచ్చునని విశదీకరిస్తూ రూజ్‌వెల్టు ప్రకటనతో తాను ఏకీభవిస్తున్నానని చెప్పాడు.

యూరప్‌లో సగభాగానికి అట్లాంటిక్ ప్రణాళిక వర్తింపకపోవుట నిజం కదా అని రైస్‌డేవిస్ అడిగాడు.

తాను అట్లాంటిక్ యావంతంగా తిరిగి రాగానే బ్రిటిషు మంత్రివర్గంతో సాకల్యంగా చర్చించిన మీదట బ్రిటిషు సామ్రాజ్యానికీ ఇండియాకు ఈ ప్రణాళిక ఎలా వర్తిస్తుందో వివరిస్తూ ఒక ప్రకటన చేసినానని, ఆ విధానాన్ని మరలలేదనీ, స్వపరిపాలనావిధానాన్ని ఎక్కువగా వర్తింపచేయడంద్వారా ఆ ప్రకటన అంశాలు అమలు జరుగుతున్నవనీ చర్చిల్ గా రన్నారు.

పోనీ ఈ పత్రంలోని ఏ భాగాలు వంటనే ఆచరణలోకి వస్తాయో చెప్పగలరా అని రైస్ రెట్టించేసరికి చర్చిల్ ఇలా చెప్పారు

"ఆ విషయమై ప్రస్తావించాల్సిన అవసరంవుందనుకోను. మన లక్ష్యప్రమాణంగా మనం ఏదారిని నడుస్తూవుంటే రూజ్‌వెల్ట్ స్పష్టంగా ప్రకటించినారు. అది కానవస్తుంది.

రాయిటర్.

భారతస్వాతంత్ర్యకాంక్ష

డెయిలీ స్కెచ్‌లో దూషణ

"భారతదేశం - ఏ భారతీయులకు?" శీర్షికను డెయిలీ స్కెచ్ పత్రికలో "కౌండిడస్" పేరుతో ప్రకటితమైన వ్యాససంగ్రహాన్ని యునైటెడ్ ప్రెస్ విలేఖరి ఇలా తెలుపుతూవున్నాడు. తన భారత వ్యతిరేకభావాలకు ఈయన చాలా పేరుపొందినవాడట.

భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోరడానికి జరుగనున్న మహాభినివేశం గురించి గద్దిలోజులుగా కొన్ని అట్లాంటి కనిపిస్తూవున్నాయని కౌండిడస్ వ్యాసాన్ని ప్రారంభించినాడు:

(2-వ పేజీ చూడుడు)

నిర్బంధంలోవున్న కాంగ్రెస్ కార్యవర్గసభ్యులఆరోగ్యం

డాక్టర్ పి. సి. ఘోష్‌గారి ప్రకటన

బొంబాయి, జనవరి 16: నేనిప్పుడే జైలులోంచి వచ్చాను దేశంలో ఎలావున్నదో తెలియదని డాక్టరు పి సి ఘోషుగారు ఎసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో చెప్పారు. ఈయన ఈ ప్రొద్దున అహ్మద్నగరం కోటనుంచి ఇక్కడికి వచ్చారు.

దేశంలో ఎలావున్నదీ పత్రికలు చదివినందున సర్దిగా తెలియదు. గాంధీగారిని ఇతర సహచరులనీ కలుసుకోకముందు ఏమీ చెప్పనుగాని 1939 లో కాంగ్రెసు అవలంబించిన పద్ధతి సత్యమైనదేనని తర్వాతి సంఘటనలు సమర్థిస్తూనే ఉన్నవని మాత్రం చెప్పవచ్చునని ఘోషుగారు అన్నారు.

అహ్మద్నగరం కోటలో తోడి కార్యవర్గ సభ్యులు దేశంలో పరిస్థితిని గురించి ఏమనుకుంటున్నారో చెప్పవలసిందని అడిగగా వారందరూ జైల్లో ఉన్నంత వరకూ వాళ్ల తరఫున రాజకీయంగా ఏమీ ఒక ముక్కైనా చెప్పజాలనని ఘోషుగారన్నారు.

ఘోషుగారు పక్కమీద పడుకొనే ఇదంతా మాట్లాడారు. ఆయన విడుదల అయింది మొదలు ద్రవరూపంగానే ఆహారం పుచ్చుకుంటున్నారు.

ఈ ఎనిమిది నెలలనుంచి అంటే 1944 మే నెల లగాయతు పేగుల్లో ఏదో బాధ బయలుదేరింది. అది ఎటువంటిదో ఇంకా పరీక్ష తేలలేదని డాక్టరు ఘోషుగారు చెప్పారు. అంతకుముందు 21 నెలలు నిర్బంధంలోకి 1942 ఆగస్టులో ఒక్కరోజు జ్వరం వచ్చింది.

కార్యసంఘసభ్యుల స్వాస్థ్యము

అహ్మద్నగరంలో ఉన్న కాంగ్రెసు కార్యసంఘ సభ్యులందరూ వయస్సుకి 50 ఏళ్లు పైబడ్డవారే. ఎప్పుడూ నిర్బంధంలో ఉన్నందున తెలియకుండానే ఆరోగ్యం చెడుతుందని ఘోషుగారన్నారు. అయితే అక్కడి పరిస్థితుల్లో అందరూ యథాప్రకారంగా ఉండాలనే ప్రయత్నిస్తున్నారు నిమిషమైనా వ్యర్థంకాకుండా వారు కాలంగడుపుకున్నారు - ఏమైనా ప్రకృతి ధర్మం తప్పించలేరు గదా. వారి ఆరోగ్యవిషయం పత్రికల్లో తరిగించటం వారి దృష్టి కాదని ఘోషుగారు చెప్పారు.

సర్దార్ పటేల్

ట్రస్టీలకు ఎలెక్టుకావడానికే స్పష్టెక్ కాన్ అనే ఉద్యమకారు అలాయిండి. తరువాత హెచ్చి చాలాసార్లు బాధపడ్డారని ఘోషుగారు చెప్పారు. ఇప్పుడుకూడా మొన్నటిమంచి మళ్లీ అస్వస్థులుగ ఉన్నారు. ఇలా వచ్చినపుడల్లా భోజనం మానివేసి పడిపోతారు, తేనె పుచ్చుకొని కాలం వెళ్లదీస్తున్నారు.

3 వ పేజీ చూడుడు

రష్యాతో అమెరికా పోరాడవలసి వస్తుంది

సెనెటరు వీలరుగారి హెచ్చరిక

వాషింగుటను, జనవరి 16: అమెరికా విదేశాంగ వ్యవహార కమిటీ పరిపాలనాధోరణిని విమర్శించినటువంటి సెనెటుసభ్యులగు వీలరుగారు యిలా అన్నారు:

అయిరోపాఖండ రాజ్యాల పరస్పరాధికార ప్రాబల్యములను గూర్చిన రాజకీయవ్యవహారాలలో అమెరికా సంయుక్త రాష్ట్రాలప్రభుత్వం జోక్యం కల్పించుకొన్నట్లయితే, అమెరికా ప్రభుత్వం రష్యాతో యుద్ధానికి దిగవలసివస్తుంది.

పెసిఫిక్ సభలో భారతదేశ చర్చ

భారతీయ ప్రతినిధి ప్రకటన

హాట్ స్ప్రింగ్సు, జనవరి 16: అమెరికాలో హాట్ స్ప్రింగ్సు నగరంలో జరిగిన పెసిఫిక్ రాజ్యాల వ్యవహారసంబంధమగు సభలో భారతదేశ ప్రతినిధిగానున్న శ్రీ. బి. శివరావు గారు రాయిటరు ప్రతినిధితో యీలా అన్నారు: వివిధరాజ్యాల సమష్టి రక్షణ ఏవిధంగా కట్టుబిట్టం చేయవలెనో యీ సభలో చర్చించారు. భారతదేశ సమస్యకూడా యీదృష్టితోనే విమర్శించారు. భారతదేశానికి శీఘ్రంగా స్వాతంత్ర్యం యివ్వాలనే విషయంలో సభలో అందరూ అంగీకరించారు. కాని భారతదేశ సమస్యా పరిష్కారం భారతీయుల ద్వారానే జరగాలని మాత్రం సభ ప్రతినిధులలో చాలామంది అభిప్రాయపడ్డారు. భారతీయులతోని విరోధపక్షాల వారు సమాధాన పడినట్లయితే యుద్ధం పూర్తికాగానే నిరభ్యంతరంగా భారతదేశానికి స్వాతంత్ర్యం యివ్వబడునని అమెరికాలో బ్రిటిషువారు తీవ్రప్రచారం చేశారు. (రాయిటరు)

"కమ్యూనిస్టులతో పొత్తు కూడదు"

బీహారుకాంగ్రెసువాదుల నిర్ణయం

పాట్నా, జనవరి 16: నిర్మాణకార్యపరులైన కాంగ్రెసువారు కమ్యూనిస్టుపార్టీ, సహజానంద యిచ్చిన కిసాన్ సభ, రాడికల్ డెమొక్రాటిక్ పార్టీలతో ఎలాటిసంపర్కమూ పెట్టుకోవద్దని బీహారు కాంగ్రెసు కార్యపరులు శాసనసభ్యులు కూడిన ప్రత్యేక సభ రెండవ నాటి కొన్నిలు సమావేశములో తీర్మానించిరి.

పూర్వ ప్రధాని శ్రీ కృష్ణసింహగారు అధ్యక్షులుగా నుండిరి.

పైన పేర్కొన్న మూడు సంస్థల వారును కాంగ్రెసు సూత్రాలైన మూడు సంఘాలవారిపొత్తు కాంగ్రెసువారికి తిగదు.

బీహారు కాంగ్రెసు సమితి తీర్మానం

సత్యానుసరణ అహింసకు ఎల్లప్పుడును విరుద్ధముగా ప్రవర్తించారు; స్వరాజ్య ప్రాప్తికోసం కాంగ్రెసు తలపెట్టిన పోరాటముల కడ్డుపడినారు. కనుక వీరితో పొత్తు వద్దని భ్వాజా ఇనాయతుల్లాగారు ప్రతిపాదించగా సభవారు తీర్మానించిరి.

"పాకిస్తాన్ ద్వారా స్వరాజ్యం సాధిస్తాను"

అహమ్మదాబాదులో జిన్నాగారి యుపన్యాసము

అహమ్మదాబాదు, జనవరి 16: ముస్లిం లీగు అధ్యక్షులైన మహమ్మదాలీ జిన్నాగారు నేటరాత్రి అహమ్మదాబాదులో జుమ్మామసీదులో జరిగిన ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ యిలా చెప్పారు:

గాంధీజీ కాకు సూచించినటువంటి సమాధానమరతుపద్ధతి క్రిప్సుసూచనలకు వారు అపభ్రంశంగా తయారుచేసిన మరొక నకలుగా ఉంది భారతదేశం భిన్న స్వపరిపాలిత ఖండముల సమాఖ్యగా ఉండవచ్చునని క్రిప్స్ అంగీకరించి తద్వారా పాకిస్తాను సిద్ధాంతాన్ని ఆమోదించాడు. గాంధీజీకూడా ఆదేవిధంగా భారతదేశాన్ని విభజించడానికి అంగీకరించాడు గాని, అట్టి విభజనకు అనేక ప్రతిబంధక విధిని మేగములను కల్పించి మహమ్మదీయుల ఆసక్తి కోరిక యీడేరకుండా ఆటంకములను కలుగజేస్తున్నాడు.

భారతజాతీయతయను ఏకముఖంగా ఒక్కటిగానే ఉండాలని పెద్ద పెద్ద వాళ్లందరూ వాదిస్తున్నారనే కారణంచేత వారి మాటలను నమ్మి మోసపోవద్దు. ఇటీవల వైస్రాయి కలకత్తాలో ఉపన్యసించినప్పుడు బ్రిటిషు గవర్నమెంటువారి సంకల్పప్రకటణి పాకిస్తానుకు ప్రతికూలంగా వున్నదని చెప్పలేదు. కాని, భారతదేశాన్ని రెండు రాజ్యాలుగా ఛేదించి పెద్ద శస్త్రచికిత్స వైద్యం చేయవలసిన తన ఆరోగ్యం తనకు కన్పించడం లేదన్నారు. వైస్రాయి చెప్పిన ఉపన్యాసం హిందువులకు మేలు చేసేదల్లుడు మాత్రలాగున ఉంది. హిందువులు, ముహమ్మదీయులు ఏకంగా ఒక్క ప్రభుత్వం క్రిందనే ఉండవలెనని బ్రిటిషు అధికారులు గాందడం ఎందుకంటే ఇండియాలో బ్రిటిషు ఆధిపత్యం స్థిరంగా సాగుచూ ఉండడం కోసమే.

ఒకప్పుడు హిందువులుగా ఉండిన ప్రజలే చాలామంది మహమ్మదీయులు మతంలో చేరినంత మాత్రంచేత, మతం కూడ కారణాలు అ మహమ్మదీయులందరూ పేరే

3 వ పేజీ చూడుడు

ఐర్లాండ్‌లో అక్షరాజ్యాల ప్రతినిధుల ఉనికి

లండన్, జనవరి 16: డబ్లిన్‌లో అక్షరాజ్యాల రాయబారులుండడం చాలారుచికరమైనదనీ బ్రిటిషుప్రభుత్వం తలుస్తున్నదనీ అధికారవేళల సహాయ కార్యదర్శి హాల్ ఎమిస్ ఎవాన్స్ కామన్సులో అన్నాడు.

ప్రొఫెసర్ సేవరీ అనేఆయన అడిగిన ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఎవాన్స్ పై అభిప్రాయం వెలిపుచ్చాడు. డీవెలరా బ్రిటిషువారిని బగవారుగా ఎంచుతున్నాడనీ, బ్రిటిషువారిని ఆ పదంగా పిలవనీ వదు. లేదనీకూడా అతడన్నాడు.

తమ ఉనికేయానికి భంగం కలిగించే విధానాలు లేవు. లోనికి రానివ్వకూడదని ఐర్లాండు అభిప్రాయమనీ, అదివిధమైన అభిప్రాయంతో ఉండాలని వారి అభిలాషనీ, అక్షరాజ్యాలవారు అక్కడ ఉండడంవల్ల తమ పథకానికి మొప్పం అనివారు గమనించాలనీ ఎవాన్స్ అన్నాడు.

ప్రమాదపరిస్థితి!

తూర్పుప్రదేశంలో ఏర్పడిన ప్రమాదపరిస్థితిని జర్మన్ అధికారవర్గాలు చుకనగా నూడవలేదని లండన్‌లోని రాయిటర్ మిలిటరీ విలేఖరి వ్రాస్తున్నాడు. ప్రసుతం సోవియెట్ సేనలు సాగిస్తున్న భీకర విజృంభణ ఫలితంగా యుద్ధఫలితమే తేలిపోబోతున్నదని ఈ ఉదయం జర్మన్ పత్రికలు తమ పాఠకులకు హెచ్చరిక చేసినని జర్మన్ హైకమాండ్ ప్రస్తుత యుద్ధరంగానికి చాలా వెనుకగా కొత్త శ్రేణిని ఏర్పాటుచేసుకోవలసి వున్నదనీ, ఈ కార్యభారం ఇంకా పూర్తికాలేదనీ నాజీపత్ర అధికారపత్రిక "వోల్కిషర్ బ్యూబాచ్టర్" వ్రాసింది.

మార్షల్ రుకోవ్

వార్సాకు దక్షిణంగా జర్మన్‌రక్షణలను ఛేదించిన రష్యన్‌సైన్యంపై సోవియెట్ సేనాని మార్షల్ రుకోవ్ ఆధ్వర్యం వహిస్తున్నాడు. రష్యన్ సేనానులలో ఇతడు అసమాన ప్రతిభాశాలి. 1941 శీతకాలంలో మాస్కో ప్రాంగణంలో నాజీ విజృంభణను జయప్రదంగా అరికట్టిన మహావీరుడు ఇతడే. స్టాలిన్‌గ్రాడ్‌వద్ద జర్మన్ సేనలపై గండకత్తెర ప్రయోగం పన్నిన మహారథుడు కూడా ఇతడే. ఇటీవల మార్షల్ రొకొసవిస్కీ నాధ్యర్యంక్రింద పోరాడిన ప్రథమ వైట్ రష్యన్‌దళం ఇప్పుడు రుకోవ్ నాయకత్వాన పోరు సాగిస్తున్నది.

వార్సాకు దక్షిణంగా మార్షల్ రుకోవ్ సేనలువార్సా స్థానరంనుంచీ పులూకాస్థానరంనుంచీ విజృంభించి నడిచి పశ్చిమంగా కలసికొన్నవి. ఇదంతా 75 మైళ్లపొడవున ఒకటికరంగంగా మారిపోయింది. దక్షిణ దిశన మార్షల్ కోనెవ్ సేనలు 125 మైళ్ళ రంగంలో విజృంభిస్తున్నవి. ఈ రంగంలో ఒక పార్శ్వం వార్సాకు దాదాపు 30 మైళ్ళు సైరతిదిశగా వున్నది. గ్రోజెక్ పట్టణాన్ని చేరిన రష్యనులు వార్సా-క్రాకోలమధ్యవున్న మార్షల్ పిల్సుడ్‌స్కీ రస్తాను నరికివేసినవి. గ్రోజెక్‌నుచేరిన రష్యనులు లోడ్జుపట్టణానికి దాదాపు 60 మైళ్లదూరంలోవున్నవి. పోలెండులో వార్సా తర్వాత జర్మనులకు ఇదేప్రధానపారిశ్రామిక పట్టణం. వార్సా-పట్టణం విస్తులానదికి పశ్చిమంగా 7 మైళ్లదూరంలోవున్నది.

రష్యన్ కవచబలాలు

క్రాకో, కీల్సీ రంగాలలో రష్యనులు క్రొత్తగా వచ్చిన కాలబలగాలను ప్రయోగించారని జర్మనులు ప్రకటిస్తున్నారు. ఈ స్థలాలకు పశ్చిమంగా 31 మైళ్లలోవున్న రాడోమస్ రష్యనులు చేరారు. వార్సాకు దక్షిణంగా 31 మైళ్లలోవున్న పిలిషియా నదిసద్దు గడ్డెక్కి విజృంభిస్తున్నది.

తూర్పుప్రష్యాలో బ్రహ్మాండంగా విజృంభిస్తున్న రష్యన్ సేనలో 20 దళాలు

(2 వ పేజీ చూడుడు)

'జర్మన్‌సేనలు తిరోగమించకతప్పదు'

డాక్టర్ గోబెల్స్ వ్యాసం

లండన్, జనవరి 17: పోలెండులో రష్యన్‌బలాలు సాగిస్తున్న బ్రహ్మాండమైన విజృంభణ ఫలితంగా జర్మనులు తిరోగమించక తప్పదని సూచనచేస్తూ డాక్టర్ గోబెల్స్ వ్రాసిన వ్యాసాన్ని జర్మన్ వార్తాసంస్థ ప్రకటిస్తున్నది. ఈ వ్యాసంలో వున్న సారాంశం ఇది:

రష్యనుల కొత్త విజృంభణ ఫలితంగా ప్రాదేశికమార్పులు తప్పని సరిగా జరగవలసివుంటుంది. ఐనప్పటికీ ఆందోళనకు ఆగత్యంలేదు యుద్ధశ్రేణిని ఒక తిన్నని వరసలో పెట్టుకోవడం అవసరం ఎల్బింగ్, రాడోమ్, వార్సాప్రాంతాలలో రష్యనులు బలాధిక్యత బ్రహ్మాండంగా వున్నదని అంగీకరించకతప్పదు. యుద్ధరంగానికి వెనుకభాగంలో రష్యనులు విపరీతంగా రిజర్వుబలాలను సమాయత్త పరచివుంచారనే విషయాన్ని విస్మరించకూడదు. అంచేత జర్మన్ ఆక్రమిత భూభాగాన్ని రూపం మారినట్లయితే ఎవరూ ఆశ్చర్యపడనక్కరలేదు"

హిట్లర్ మరణించాడా?

మేరీ పర్నెల్ అనే ఆమె చెబుతున్న సంగతి

లండన్, జనవరి 16: హిట్లర్ మరణించాడనే తన గట్టి నమ్మకము మేరీపర్నెల్ అనే ఆమె అంటోంది. ఈమెకు దివ్యదృష్టి ఉంది. ఆ దృష్ట్యా హిట్లర్ ఈమెను రెండుసార్లు కలిసించాడు. రెండుసార్లూ కూడా చాలా నమ్మదనంతో నిలబడి యుద్ధం ఆపేసి చేయవలసి దని ఈమెను అడిగాడట. లేనిపక్షే హిట్లర్ మరణించాడని ఈమె నమ్ముతున్నది.

విమానయాన వ్యవస్థ: భారతదేశస్థానం

ప్రభువులసభలో ప్రసక్తి

లండన్, జనవరి 16: ఇవ్వాళ లార్డుల సభలో లార్డు స్వింటన్, అంతర్జాతీయ విమానయాన వ్యవస్థ ప్రథమసంఘంలో భారతదేశానికి గల స్థానాన్ని గురించి చెప్పాడు. ప్రథమ సంఘం ఏర్పడేందుకు ఎన్నికలు జరిగాయట. ఆ ఎన్నికలలో భారతదేశం రాలేదట కాని భారతదేశానికి గల ప్రాదేశిక ప్రాధాన్యతను బట్టి ఆ సంఘంలో స్థానం ఇచ్చారట.

గంటల పంచాంగం

తారణ సం॥ మాఘ శు॥ పంచమి
1945 సం॥ జనవరి 18 గురువారం
సు॥ సం రా 3-7 పూర్వా రా 11-49 శేష వర్జ్యం ఉ 8-53 వరకు.
శు॥ షష్ఠి జనవరి 19 శుక్రవారం
శు॥ మ రా 12-36 ఉ భా రా 10-1 వర్జ్యం ఉ 8-40 మొ 10-9 వరకు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ మాఘ శు॥ పంచమి
గురువారము

కృపణబుద్ధి

బ్రిటిషు ప్రభుత్వం తమపట్ల ఔదార్యం కనుపరుస్తుందని భారతీయు లెన్నటికీ భావించలేరు. కాని తమ కిష్టముండినా వుండక పోయినా, తప్పని సరిగా చేయవలసి వచ్చిన పనులలోనైనా ప్రభుత్వం కేవల సంకుచితబుద్ధినీ, అకారణ వైరభావాన్నీ వీడలేదా? కాంగ్రెసు కార్యవర్గ సభ్యులలో ఇప్పటికి ముగ్గురు విడుదలైనారు: శ్రీమతి సరోజినీనాయుడు, డాక్టరు. సయ్యద్ మహమ్మద్, డాక్టరు. పి. సి. ఘోష్‌గార్లు. ఈ ముగ్గురు కూడా సంతతకారాగార నిర్బంధం వల్ల దేహారోగ్యం కోల్పోయిన స్థితిలో గాని విడుదల కాలేదు. అనారోగ్య కారణం వల్ల తప్ప అన్యథా వీరిని విడుదల చేయక పోవటం ప్రభుత్వ విధానమైయుండటంలో వింతలేదు. అయితే, ఒక్కొక విడుదల జరిగినప్పుడల్లా 'మరేయితర కారణంచేత నైనా వీరిని మేము విడిచిపెట్టినట్లు భావించేరు; కేవలం అనారోగ్య మే కారణం సుమా!' అని మాటి మాటికి దేశాన్ని హెచ్చరించడం అవసరమా? ప్రభుత్వవిధానం ఇందుకు భిన్నంగావుంటుందన్న భ్రమకు భారత ప్రజలు లోనుగారు. డా. ఘోషుగారి విడుదల సందర్భంలో వెలువడ్డ ప్రకటన ప్రభుత్వం వారి కృపణ బుద్ధికి ప్రబల నిదర్శనం. సదరు ప్రకటనలోని కట్ట కడపటి వాక్యమిది: "ఘోషుగారికి ఉదరసంబంధమైన వ్యాధి చిహ్నాలింకా కనుపిస్తూనే వున్నవి. వీటికితోడు మరొక వ్యాధికిగాను చిన్న శస్త్రచికిత్స కూడా జరిగింది. ఈ కారణాల వల్ల ఘోషుగారి నిక నిర్బంధంలో వుంచవలసిన అగత్యం లేదని ప్రభుత్వంవారు నిశ్చయించారు." చివరిమాటలలో ప్రభుత్వం వారిచిత్తవృత్తి యావత్తూ ప్రతిఫలిస్తూ వున్నది. ఘోషుగారు అనారోగ్యంతో వుండటంచేత వారిని విడిచిపెట్టుతున్నామని గాదు ప్రభుత్వం వారనేది. వారింకా ఆరోగ్యం పొందనట్లు తాము తృప్తిచెందాము కాబట్టి ఇటువైన నిర్బంధంలో వుంచవలసిన అగత్యం లేదంటున్నారు. ఎంతకాలమైతే నాయకులు ఆరోగ్యవంతులై వుంటారో అంతకాలం నిర్బంధంలోనే వుంచటం అవసరమని, అనారోగ్యులై, బాధముడగటంచేత అశక్తులై, మరెందుకూ కొరగాని స్థితి ఏర్పడితేనే తప్ప విడుదలచేయబడరని ఈమాటలు ధ్వనించటం లేదా? ఎంతవద్దారతి జాతికి విశ్వాస పాత్రులై, తాము చేసిన నేరమేమో న్యాయశాస్త్రిత్వ ఇంతవరకు నిర్ధారణ చేయబడని నాయకుల విషయంలో ప్రభుత్వం వారింత నిరాసంగా ప్రవర్తించడం ప్రభుత్వ ఘనతకు నెంతమాత్రం పెరదు.

డాక్టరు ఘోషు, డాక్టరు సయ్యదు మహమ్మదుల అనారోగ్య స్థితికి విడుదలైన పిమ్మట వారి నాశ్రయించి వున్న దౌర్బల్యం కంటె వేరే సాక్ష్యమక్కర లేదు. ఇంకనూ నిర్బంధంలో వున్న కాంగ్రెసు నాయకుల మాటేమి? వారిలో ఒక్కరు కూడా సంపూర్ణారోగ్యం అనుభవించడం లేదని స్వయం డాక్టరులైన ఘోషుగారు ప్రకటిస్తున్నారు. సర్దారు వల్లభాయి, గోవిందవల్లభ పంత్, మౌలానా అజాద్, పండిత జవహర్‌లాల్, పట్టాభినీతారామయ్యగారల అస్వస్థతను గురించి డా॥ ఘోషుగారు వివరంగా చెప్పారు 70 సంవత్సరములు నిండి ఎడతెగని రుగ్మతకు పాల్పడుతున్న సర్దారేమి, అనేకమైన జాడ్యములతో శరీరం కృశించి, కేవలం మనోదండిచేత జీవితం లాగుతున్న గోవిందవల్లభ పంతేమి, సహధర్మచారిణితోబాటు 42 పౌనులు తూకం కోల్పోయి దుర్బలులైన రాష్ట్రపతి అజాద్‌గారేమి, సముచితాహారవిహారాలు లోపించడంచేత మధుమేహ వ్యాధికి గురియైన డా॥ పట్టాభిగారేమి, ఒక్కొక్కరిగా ధీర్ఘ రాజాగారవాస బాధానుభవానికి విదర్శనంగా! పండిత జవహర్‌లాల్ తన అనారోగ్యస్థితిని గురించి ప్రజలు చర్చించటానికి ఇష్టపడక పోవచ్చుగాని, వారి శరీర దార్ఢ్యంకూడా సన్నగిల్లినట్లు ఘోషుగారు ప్రకటిస్తున్నారు' లక్నో జైలునుంచి విడుదలైన డా. అటల్‌గారు కూడా తమ జైలులో డిటినియ్యుల అనారోగ్య స్థితిని, ముఖ్యంగా మాజీమంత్రి రాఫీ ఆహమద్ కిద్వాయిగారి ప్రమాదస్థితిని గురించి చేసిన ప్రకటన దేశాన్నంతా కలవరపెట్టింది. కాని, ప్రభుత్వంవారికి మాత్రం తమ కర్తవ్యంతో చలపోవటం ఆశ్చర్యం.

నాయకత్రయ సమావేశం

యుగస్లావియా విషయమై చర్చ

లండన్ (కేబిల్): జనవరి 4 వ తేదీన యుగస్లావియా రాజుపీటర్ రీజన్సీ ఏర్పాటును నిరాకరిస్తూ ఒక ప్రకటనచేసి యుండెను. తత్ఫలితంగా యుగస్లావియా రాజకీయాల్లో ప్రతిష్టంభనం ఏర్పడింది. నాయకత్రయ సమావేశంలో ఈ విషయం చర్చించి మార్గాంతరాన్ని చూపితేగాని ఇది పరిష్కారంకాదని న్యూయార్క్ టైమ్స్ లండన్ విలేఖరి వ్రాస్తున్నాడు.

అంగీకారం కుదరవచ్చు

లండన్, జనవరి 16: మూడువారాలుగా సుభాస్ ప్రధానిని మాడ నిరాకరించిన పీటర్ రాజు ఇన్నాళ్ళ అయినకు దర్శనమిచ్చినటు రూఢిగా తెలుస్తూవుంది గన్న బ్రిటిషు విదేశాంగమంత్రి పీటర్ రాజు సమావేశం జరిగింది. టిటో ప్రతినిధులను కూడా 'ఇద్దర్ని పీటర్ రాజు చూచివారని తెలుస్తూవుంది. ఈ సమావేశాలవల్ల యుగస్లావియా రాజకీయాల్లో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగిపోవచ్చునని ఇక్కడి కొందరు ఆశించుచున్నారు.

మిత్రరాజ్యాలతాత్కాలికసంఘం

లండన్, జనవరి 16: మిత్రరాజ్యాల తాత్కాలికసంఘాన్ని స్థాపించేవిషయమై చర్చిల్ స్టాలిన్‌గార్లతో జరిగే సమావేశంలో చర్చింపబడునని రూజ్‌వెల్టు అధ్యక్షుడు సూచించాడని వాషింగ్టన్‌నుంచి వార్త తెలుస్తోంది. ఈనాయకత్రయం సభ త్వరలోనే జరుగనుంది. (రాయిటరు)

మైసూరు మహారాజు శ్రీశైలయాత్ర

మైసూరు మహారాజుగారు పెద్దచెరువు నుంచి పాదచారియై ఈ 6 వ శ్రీశైల క్షేత్రానికి చేరినారు! భ్రమరాంబా మల్లికార్జునులకు స్వయంగా పూజాదికము చేసినారు 48 రోజులు ఏకాదశరుద్రాభిషేకం జరిపే ఏర్పాటు చేసినారు. శ్రీశైల పరిపాలనా సంఘాధ్యక్షులు పాణ్యాగ్రామముఖ్యులగారిని సత్కరించినారు. మరునాడు పెద్దచెరువు నడిచివెళ్లినారు.

గ్రీసు వ్యవహారాలు

బ్రిటిష్ వైఖరిగూర్చి కామన్సులో చర్చ

లండను, జనవరి 16: గ్రీసులో డిశంబరు 3 వ తేదీనుంచి జనవరి 6 వ తేదీవరకు హతతులైన బ్రిటిష్ సైనికులసంఖ్య 2101 అనియు, అందు 287 మంది చనిపోయారనియు, చర్చిల్ యీదినం కామన్స సభలో ప్రకటించాడు.

ఈ సమాచారం తెలియకోరిన కార్మిక సభ్యుడు వాలెస్‌గారు నిరుడు గ్రీసులో జర్మనులతో జరిగిన పోరాటమున బ్రిటిషు పక్షాలకంటె యీ సంఖ్య ఏడింతలుగా నున్నదనికి విషయం చర్చిల్‌గారు గ్రహించారాయని ప్రశ్నించారు.

గ్రీసులో ఘోరసంహారం జరగకుండా ఆపటానికే బ్రిటిషు సైనికులు ప్రయత్నించారని చర్చిల్‌గారు బదులుచెప్పారు.

గ్రీసులో ఎన్నికలు, ప్రజానిర్ణయ విషయాలు గూర్చి సభ్యులు మరికొన్ని ప్రశ్నలు అడుగగా రాబోవు చర్చ సమయమున తాము ప్రభుత్వం తరపున వాగ్విపసెంచియున్న ప్రకటనకై వేచియుండమని చర్చిల్‌గారు సభ్యులను కోరారు.

ప్రస్తుత ప్రభుత్వాధికారిగానున్న జనరలు ప్లాస్టిరాస్‌గారు ఎలాస్ సేనలన్నిటిని పూర్తిగా నిర్యాలించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమైనట్లు రెండు పర్యాయములు చెల్లడించాడనీ బ్రిటిషు ప్రభుత్వము ఆవైపు ఖరిని బలపరచునా యనీ షిన్‌వెల్‌గారు ప్రశ్నించారు.

గ్రీసువ్యవహారాల విషయమున సమగ్రమైన చర్చ జరుగునపుడు ఇలాంటి అన్ని విషయాలకు సమాధానం తెలుసుకోవచ్చునని చర్చిల్‌గారు చెప్పారు. గ్రీసు వ్యవహారాలు యింకా పూర్తిగా పరిష్కారం కాలేదనియు అచ్చటి సమస్యలు సద్దుబాటు అయ్యేవరకు గ్రీసు ప్రభుత్వాధికారులు తెలుపుతున్న విషయాలుగూర్చి పత్రికలలో ప్రకటింపబడే వార్తలను విమర్శించే బాధ్యత తాము వహింపజాలనట్లు చర్చిల్‌గారు పలికారు.

గ్రీసు ప్రధానికి అమెరికా అధ్యక్షుని సందేశం

అమ్మకస్థాలకుపాలైన గ్రీసు దేశాన్ని పునరుద్ధరించుటకు అమెరికా దేశం యితర మిత్రరాజ్యాలతోకూడి సాధ్యమైనంత సహాయ మొసగుటకు సిద్ధంగానున్నదని రూజ్‌వెల్టు అధ్యక్షుడు గ్రీసు ప్రధానికి ఒక సందేశం అందజేశాడు.

గ్రీసుదేశాన్ని ఉద్ధరించటానికి కష్టకాలపరిహారమివ్వ నద్దేశించినట్లు తెలుపుతూ గ్రీసుప్రభుత్వము, ప్రజలపట్ల ఆదరాభిమానములను ప్రకటించిన రూజ్‌వెల్టు అధ్యక్షునికి జవరలు ప్లాస్టిరాస్‌గారు తన ప్రత్యుత్తరంలో కృతజ్ఞత తెలిపారు.

ప్రభుత్వ విధానంగూర్చి లాస్కి విమర్శ

లండన్, జనవరి 16: ప్రజాభిప్రాయం వత్తిడివల్ల గ్రీసు విషయమై కామన్స సభలో చర్చ రాబోవువారంలోగాని యీ వారంలోనే జరుపుటకు ప్రభుత్వం బస్తీకోవలసి వచ్చిందని యునైటెడ్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నాడు. ఈచర్చ ముందు, కార్మిక పక్షపు నాయకులు, ప్రొఫెసర్ లాస్కీ నాయకత్వంక్రింద చర్చిల్‌పట్టరు రాయబారం విశ్వసిస్తున్నారు. గ్రీసువ్యవహారాల విషయంలో బ్రిటిషు ప్రభుత్వ వైఖరిని ప్రొఫెసర్ లాస్కీగారు అక్షరధర్మంగా తీవ్రంగా విమర్శించారు. గ్రీసు ప్రజలను అణచటానికి బ్రిటిషుసేనలను వాడినందుకు వీరు ఆక్షేపిస్తున్నారు. కామన్సులో గ్రీసు చర్చ కడుఉద్రేకంతో సాగునని దీనివల్ల అనతోచచ్చు.

15 వ గుంటూరు మండల గ్రంథాలయ మహాసభ

15 వ గుంటూరు మండల గ్రంథాలయ మహాసభ 27-1-45 తేదీన చరిత్ర ప్రసిద్ధి చెందిన మాచర్లలో ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాధ్యక్షులగు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు పంతులుగారి అధ్యక్షతన జరుగుతుంది గుంటూరుమండల గ్రంథాలయ సంఘాధ్యక్షులగు శ్రీ శఠ రామస్వామి చౌదరిగారు సభా ప్రారంభం చేస్తారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ చరిత్ర పరిశోధకులగు శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు గ్రంథాలయ ప్రగతిని బహిరంగపరుస్తారు.

గుంటూరు విద్యార్థిసంఘకార్యవర్గ సమావేశము

గుంటూరు, జనవరి 15: ఈజిల్లావిద్యార్థి సంఘ కార్యవర్గము జనవరి 13, 14 తేదీలలో సమావేశమైనది.

జిల్లా విద్యార్థి మహాసభ నరిపాడులో జనవరి 27, 28 తేదీలలో జరపనిశ్చయించిరి.

జనవరి 21 లగాయతు 26 వరకు స్వాతంత్ర్యవారం జరుపుతూ అందులో కాంగ్రెసు నాయకుల విడుదలకోసం సభలు జరుప నిశ్చయించిరి.

నారాయణదాసుగారి వృతికి సానుభూతి తెలిపిరి.

చిరూరు, అప్టికేసుల ముద్దాయిలను విడుదలనునిరి.

జర్మనీ బేషరతుగా లొంగితీరాలి

కామన్స్‌లో చర్చిల్ ప్రకటన

లండన్, జనవరి 16: జర్మనీ బేషరతుగా లొంగిపోయేవరకూ ఈ యుద్ధం కొనసాగుతుందని చర్చిల్ ఇవ్వాళ కామన్స్‌లో మరొకసారి నొక్కివక్కాణించాడు. బేషరతుగా లొంగాలన్న మరకువల్ల యుద్ధం దీర్ఘకాలం సాగుతుందని తను అనకోవడం లేదని కూడా ఆయన అన్నాడు.

కార్మికపక్షానికి చెందిన రైస్ డేవిస్ అడిగిన ప్రశ్నలకు జవాబుగా చర్చిల్ పై అభిప్రాయం వెలిపుచ్చాడు. రైస్ డేవిస్ ప్రశ్నల సారాంశం ఇది: అక్షరాజ్యాలు బేషరతుగా లొంగిపోవాలని మీరనుకోరుతున్నారు. యూరపు ప్రజలను ఒకచోట నంచి ఇంకొకచోటికి పంపివేయాలని ఆలోచిస్తున్నారు. మీ ఈ కోరికలూ ఆలోచనలూ జర్మనులు తమ నాయకులను బలపర్చడానికీ, యుద్ధం దీర్ఘకాలం సాగడానికీ కారణమయేలా కనిపిస్తున్నాయి. మరి మీరు మీదృక్పథాన్నే మైనా మార్చుకుంటారా?

'సంప్రతింపులద్వారా సంధిచేసికోవడానికి ఈ సభాసభ్యులే చాలామంది వ్యతిరేకత చూపుతారు. మిత్రమండలివారు అందరూకూడా అందుకు వ్యతిరేకులే కనక జర్మనీ బేషరతుగా లొంగేవరకు యుద్ధం సాగితీరుతుంది.' అని కూడా చర్చిల్ అన్నాడు.

పోస్టల్ అధికారులకు సర్ ఉస్మాన్ హితవు

కొత్తఢిల్లీ, జనవరి 16: భారత ప్రభుత్వ తంతి తపాలాశాఖ సభ్యుడు సర్ మహ్మద్ ఉస్మాన్ పోస్టుమాస్టర్స్ జనరల్ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇట్లా అన్నారు: ఈ శాఖ ప్రజలందరికీ, పేదలూ, ధనికులూ, గ్రామీణులూ, నాగరికులూ అన్న వ్యత్యాసం లేకుండా, ప్రయోజనపడేది ఈ శాఖలోనిపై ఉద్యోగులు కి దివారిని న్యాయంగా మాడాలి. కుల మత వివక్షతలు చూపరాదు.

రష్యాయుద్ధం

1 వ పేజీ తరువాయి

వున్నట్లు జర్మనుల అంచనా. కవచ, ఫిరంగి దళాలను కలుపుకొనకుండా చెబుతున్న అంకె ఇది. రాడోమ్‌పట్టణం రష్యనుల వశమైంది. ఇది ప్రధాన పోలిష్ పారిశ్రామిక పట్టణం. వార్కా కూడా వశపడిందని స్టాలిన్ ప్రకటన

కార్పేథియన్ పర్వతాలవద్ద

జాస్లోపు తూర్పుగా కార్పేథియన్ పర్వతపాదాల పశ్చిమ దిశన రష్యనులు 15-వ తేదీ ఉదయం కొత్తయుద్ధం ప్రారంభించారని జర్మన్ న్యూస్ ఏజెన్సీ మిలిటరీ వ్యాఖ్యాత కర్నల్ ఎర్నెస్టు ఫాన్ హామర్ తెలియజేస్తున్నాడు రష్యనులు ఈ రెండు మూడు రోజులలో పెద్ద తొమ్మిది మట్టకూ ప్రారంభించినట్లు జర్మనులు ప్రకటిస్తున్నారు.

జెస్టాపోవా-క్రాకో ప్రాంతంలో రష్యనులు కొత్తయుద్ధం ప్రారంభించినట్లు సోవియెట్ ప్రకటన అంగీకరిస్తున్నది.

క్రాకో-వార్సా రైలుమార్గాన్ని దాటివచ్చిన మార్షల్ కోనేవ్ సేనలు తమ యుద్ధరంగాన్ని 50 మైళ్లకు పైగా విస్తరింపజేసుకున్నవి. పాసా-జెస్టాపోవా రైలుమార్గంపై ఈ సోవియెట్ సేనలు ఇప్పుడు విజృంభిస్తున్నవి. పైలీషియన్ సరిహద్దు ప్రాంతంలో సోవియెట్ విమాన బలాలు విరివిగా దాడులు జరుపుతున్నవి

రష్యన్ బలాల విభజన

250 రష్యన్ బలాలు తూర్పు రంగంలోని వివిధభాగాలలో ఈ విధంగా విభజించ బడినవని రాయిటర్ మిలిటరీ విలేఖరి వ్రాస్తున్నాడు: (1) బాల్టిక్ ప్రాంతంలో 27 దళాలు (2) తూర్పు ప్రష్యాలో 15 దళాలు (3) వార్సా-తూర్పు ప్రష్యాల మధ్య 21 దళాలు (4) వార్సా ప్రాంతంలో (వార్సాకుదక్షిణంగా 33 మైళ్లలో) 39 దళాలు (5) కోనేవ్ అధ్వర్యాన కి దవార్సాకు దక్షిణంగా 48 దళాలు (6) జెస్టాపోవద్ద వృత్తంగా తెలియడంలేదు గాని బహుశా దాదాపు 20 దళాలు వుండవచ్చు. (7) హంగరీ రంగంలో 70 దళాలు.

గంట గంటకు కొత్త రష్యన్ బలాలు!

గంటగంటకూ కొత్త రష్యన్ బలాలు యుద్ధరంగానికి మహా ప్రవాహం మాదిరి వచ్చి పడుతున్నదని జర్మన్ హైకమాండ్ రేడియోలో ప్రకటించింది. తమ సర్వబలసంపదతో రష్యనులు జర్మనులపై ఆశ్చర్యకరమైన తీవ్ర యుద్ధం సాగిస్తున్నారని కూడా ఇదే ప్రకటన తెలుపుతున్నది.

హంగరీలో కూడా రష్యనులు ఎట్టి ప్రతిఘటనకు ఆస్కారంగా కొత్తయుద్ధం ప్రారంభించారని జర్మన్ రేడియో ప్రకటిస్తున్నది.

బుడాపెస్టు నగర మధ్యభాగం యుద్ధరంగంగా మారిపోయినట్లు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

న్యూయార్కులో సన్మానం

న్యూయార్కు, జనవరి 15: శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌గారిని సన్మానించుటకు అమెరికాలో న్యూయార్కు నగర మందిరములో గురువారంనాడు న్యూయార్కు నగరాధ్యక్షులను మేయరు లాగార్డియాగారు సన్మాన సభ ఏర్పాటుచేశారు. అమెరికాలోని ఇండియా లీగ్‌కు గౌరవాధ్యక్షుడుగా వున్న పెరల్ బక్కుగారు నేటిరాత్రి ప్రసంగిస్తూ, భారతదేశంనుంచి అమెరికాకు వచ్చిన గౌరవనీయులైన ప్రముఖులలో రష్యా ప్రవాహ టాగూరుగారి తర్వాత విజయలక్ష్మి పండిట్‌గారు అన్నారు.

అమెరికాలోని ప్రజలకున్నూ భారతీయులకున్నూ పరస్పర సద్భావం వృద్ధిచేయు నిమిత్తమై ఆమె గౌరవార్థంగా ఇండియా లీగ్‌వారు యీ జనవరి నెల 26 తేదిని ఒక విందు ఏర్పాటుచేస్తున్నారు భారతదేశ స్వాతంత్ర్య ప్రబోధ దినమగు ఆనాడు సభలో డాక్టరు లీన్ యుటాంగ్‌గారు, మిసెస్ విల్సాన్‌వాల్‌గారు బిషప్ ఫ్రాన్సిస్ మాకోనెక్‌గారు ఉపన్యసిస్తారు.

అమెరికా పర్యటనం

హోట్‌స్ప్రింగ్సు జనవరి 16: భారతదేశ సమస్యల విషయంలో ఆసక్తిగల అమెరికను ప్రముఖులను కలిసికొని మాట్లాడుటకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌గారున్నూ, డాక్టరు హృదయనాథ కుంజ్రూగారున్నూ అమెరికా సంయుక్త రాష్ట్రములలో పర్యటనం చేయుటకు తగినరీతిగా పసిఫిక్కు రాజ్యాల వ్యవహార సంబంధముల సంస్థవారు ఏర్పాటులను చేశారని డా॥ కుంజ్రూగారు రాయిటరు ప్రతినిధితో చెప్పారు.

ఇంగ్లాండుకు ఆహ్వానం

శ్రీమతి విజయలక్ష్మిపండిట్‌గారు అమెరికానుంచి త్వరలోనే ఇంగ్లాండుకు వెళ్లదలచియున్నారని లండనులోని ఇండియా ఆఫీసు లీగ్‌వారికి తెలిసింది. ఆమెకు ప్రయాణానుమతి లభించడంలో కష్టంలేదు ఇంగ్లాండులోని మిత్రులు ఆమెకు స్వాగతమిచ్చుటకు సిద్ధంగా ఉన్నారు.

భారత ప్రతిష్టంభన

సర్ జోగేంద్రసింగ్ అభిప్రాయం

కరాచీ, జనవరి 16: "ప్రతిష్టంభనా పరిష్కారాదికాశం విషయమైనా ఒక అంగీకారానికి రావడం మీద ఆధారపడివుంది" అంటూ సర్ జోగేంద్రసింగ్‌గారు అ. ప్రె. విలేఖరి ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రస్తుత ఇబ్బందులను తొలగించడానికి సరూకమిరే కొంతవరకు ఉపయోగపడవచ్చునని చెప్పినారు. సిక్కులు జాతీయవాదులనీ వారు భారతీయైక్యతను వాంఛించుచున్నారనీ సింగుగారు వెల్లడించారు.

'ఎవ్వరూ ఆపలేరు'

కరాచి రోటరీక్లబ్‌లో ప్రసంగిస్తూ భారతదేశం, గడక ఏకమై నిలబడితే స్వపరిపాలనా లక్ష్యమును సాధించుటకు జరిగే ప్రయత్నాలకు ఎవరూ అడ్డుగాలేరన్నారు.

దేశంలోని రాజకీయపరిస్థితులనుంచి ఇలా అన్నారు: "కాంగ్రెస్ ఇస్తేఅంతా ఇవ్వండి లేకపోతే ఏమీ వద్దు" అన్న ధోరణిలోవుంది. జిన్నాగారేమో దేశాన్ని విభజించమంటారు లేదా స్వాతంత్ర్యం, అభివృద్ధిమార్గాల్లో అడుగుపెట్టనంటారు. అయితేపోరుపుకి వెనకకన్నప్రపంచంలో తమ తమ భూమికల నిర్వహింపజాలకపడే లక్షలాది ప్రజలు ఉన్నారు. భారతదేశం పదికోటాలపాటు వర్గీల్లలుగేటి విభజన కూడదు

"నూతన ప్రపంచంలో ఇంగ్లండ్ తన స్థానాన్ని నిలుపుకోవాలంటే భారతదేశం బలోత్పత్తి చెందివుండేలాగా చూడాలి. ఈ నవ్యప్రపంచంలో భారతదేశం గొప్ప పాత్రను నిర్వహింపనున్నది."

శ్రీతారాము సుబ్రహ్మణ్యముగారు

తణుకు జనవరి 15: 13 వ తేదీ శనివారం తణుకు న్యాయవాది శ్రీతారాము సుబ్రహ్మణ్యముగారు టయిఫాయిడు జ్వరమువల్ల వారంరోజులు బాధపడి మరణము నొందిరి. శ్రీ సుబ్రహ్మణ్యముగారు సుప్రసిద్ధ న్యాయవాదులలో వకరయి తమ స్వప్రయోజకత్వమువల్ల ఉన్నతి లోనికివచ్చిరి. న్యాయవాది సంఘమువారు శ్రీ సుబ్రహ్మణ్యముగారి మరణమునకు తమ సంతాపమును వెల్లడిచేయుచు వారి కుటుంబమునకు తమ సానుభూతిని తెలుపుతీర్మానమును గావించిరి. కోర్టులోకూడ న్యాయవాదులలో పెద్దలగు శ్రీరాములుగారు సుబ్రహ్మణ్యముగారి గుణగణముల గూర్చి ప్రస్తావించినంత, శ్రీ మదనపల్లి కూడ న్యాయవాదులతోపాటు తమ సంతాపమును గూర్చి వ్యక్తంపజేసిరి వారి ఆత్మశాంతిని కోరుతూ కోర్టు పనికంటకాలయ ఆపుచేయబడెను. దివంగతులకు సుబ్రహ్మణ్యముగారికి అయిదుగురు కుమార్తెలున్నారు. స్వ వి.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

పశ్చిమరంగ యుద్ధగమనం

లండన్, జనవరి 16: అమెరికన్ కృతీయ, ప్రథమసైన్యాలు హోఫెలెయిజ్‌వద్ద ఓత్రీనది ఒడ్డున అనేకస్థానాలలోనూ కలుసుకున్నవనీ హోఫెలెయిజ్‌లో శత్రునిశ్శేషకార్యక్రమం సాగిపోతున్నదనీ తృతీయసైన్యంలో వున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

స్ట్రాస్‌బర్గుకు ఉత్తరంగా రైన్‌నది ఒడ్డునవున్న జర్మన్ స్థావరాన్ని నాశనం చేయడానికి బలీయమైన మిత్రటాంకు, కాల్బలదళాలు పంగళవారం తెల్లవారుజామున రెండుగంటలకు తీవ్రమైన ముట్టికి ప్రారంభించినవని హోజినో అరణ్యానంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరివ్రాస్తున్నాడు.

ఆర్డెన్స్ ప్రాంతంలో

హోఫెలెయిజ్ పట్టణంలో మిత్రసేనలు నిరాఘాటంగా మహాప్రవాహం మాదిరి ప్రవేశిస్తున్నవి. రుండ్‌స్టెడ్ విజృంభణకు యీపట్టణం ప్రధాన ఆశ్రయంగా ఉపయోగపడింది. ఆర్డెన్స్‌కద్ద జర్మనులు ఆక్రమించిన భూభాగంలో మూడింట రెండువంతులనుంచి శత్రుసేనలు తరిమివేయబడినవి ఫాన్‌రుండ్‌స్టెడ్ విజృంభణ మిత్ర వ్యూహంతో మార్పుతెచ్చి నమాట నిజమే మిత్రసేనలకు తీవ్రమైన ఆందోళనను సైతం కలిగించింది. కాని, ఈవిజృంభణలో జర్మనులు విపరీతమైన నష్టాలకు గురికాక తప్పలేదు.

హోఫెలెయిజ్‌కు వాల్లున్నరమైళ్ళు ఈశాన్యంగా వున్న హోఫెలెయిజ్ సెయింట్ విత్ పట్టణానికి ఐదున్నరమైళ్ల దూరంలో చేరినవి. ఇప్పటివరకు స్తబ్ధుగావున్న పశ్చిమరంగ ఉత్తరప్రాంతంలో బ్రిటిషుసేనలు కొత్తగా దాడి ప్రారంభించినవని 'సుప్రీమ్' కార్యాలయమునుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఈదాడిమాస్ రూర్ నదులమధ్య జరిగింది.

పాంజెర్ సేనాని ఖైదీ

17-వ జర్మన్ పాంజెర్ దళాధిపతి జనరల్ హాన్స్ లింగ్‌నెర్ అమెరికన్ సప్తమసైన్యానికి పశ్చిమరంగంలో ఖైదీగా చిక్కాడు.

అమెరికన్ ద్వితీయ కవచదళ గస్తీ సైనికులు హోఫెలెయిజ్‌లో ప్రవేశించే సరికే జర్మనులు ఖాళీచేసి వెళ్లిపోయారు. హోఫెలెయిజ్‌కు వెలుపల జర్మనులు ఘోర ప్రతిఘటన సాగిస్తున్నారు.

ఇటీవల పశ్చిమరంగంలో విజృంభించి విఫలులై జర్మనులు దాదాపు 1,50,000 మంది సైనికులను నష్టపడ్డారు.

లండన్ పత్రిక దూషణ

1 వ పేజీ తరువాయి

భారతదేశం న్యాయంగా క్రమంగా స్వాతంత్ర్యంకోసరం పాటుబడుతూ వుందనీ, బ్రిటన్ బలవంతంగా ఇండియాను దాస్య శృంఖలాలలో బంధించి వేసిందనీ ఈ సమావేశం ప్రకటిస్తున్నవిషయం, వాస్తవంగాదు ఈ రచయిత ఉల్లేఖించుచున్నాడు. భారతదేశంగురించి ఏమీ తెలియనివారూ, బ్రిటిషు ప్రభుత్వాన్ని విమర్శించటానికి ఏదోఒకసాకు చూచేవారు ఈ సిద్ధాంతాన్ని నమ్ముకున్నారు, అని ఈ రచయిత వాదిం.

క్రిప్స్ సూచనలద్వారా ఎలాంటి మరకులూ లేక సంపూర్ణస్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తే భారతదేశం ఇంకా అస్వాతంత్రంగా ఎదురుకావుందని ఈయనప్రశ్న. తన ప్రశ్నకు తానే ఇలా జవాబు చెప్పుకున్నాడు.

"భారతీయులు ఏకకూటమిగావుండరు. ఒకరినొకరు ద్వేషించుకుంటారు. ఎవరికి వారు స్వతంత్రంగా వుండాలంటారు. ఈ పత్యాన్నీ అన్నీ రాజకీయపక్షాలవారూ అవునన్నారు. వారిభావాలతో విజ్ఞానులు ఏకీభవించుచున్నారు."

తిరిగి లండన్ ప్రదర్శనాన్ని గురించి ప్రస్తావిస్తూ ఇలా అంటున్నాడు. "ఇలాంటి ప్రదర్శనాలు చాలా పనిచేస్తాయి. ఈ యుద్ధంలో భారతీయులు చాలా నమ్మకంగా పోరాడుతూవున్నారు." అని మాజీ ఇండియా కార్యదర్శి జెట్లాండు ప్రభువు పాయునీర్ క్లబ్‌లో ఉపన్యసిస్తూ చెప్పారు. భారతదేశాన్కి శాంతి, భద్రత, న్యాయం, బ్రిటను ప్రసాదించిందట. బ్రిటిషు కామన్వెల్త్‌లో ఒక గొప్ప దేశంగా భారతదేశాన్ని చేయడమే బ్రిటను లక్ష్యమట కాని భారతీయులలో ఏకాభిప్రాయం లేనందున ఏదీ సాధ్యం కావడంలేదనీ గాంధి, నెహ్రూలు భారతీయైక్యతకు అడ్డుకుగా వున్నారనీ జెట్లాండు అంటున్నాడు. "ప్రధాన శత్రువుపై పోరుతప్పయిన పెత్తనం వుండేంతవరకూ అధికారానికి అవకాశాలేదు. ఈ ప్రతిష్టాన్ని లగ్గించడానికీ, పక్షాన్ని లగ్గించవలసి అశతో కొందరు ప్రయత్నిస్తున్నారు కేవలప్రయత్నాల ఫలితం భగవంతుని అధీనంలో ఉంది." అని జెట్లాండ్ ముగించాడు.

కేంద్రవిద్యాసంఘం

కరాచీలో 11 వ సమావేశం

కరాచి, జనవరి 13: కేంద్ర విద్యాసలహాసంఘం 11 వ సమావేశమును ఇవాళ ఇక్కడ వైస్రాయి కార్యనిర్వాహక కర్త సభ్యుడు సర్ జోగేంద్ర సింగుగారు ప్రారంభించారు.

బరోడా సమావేశం లగాయతు జరిగిన పనికి హర్షించి అప్పుడు తయారుచేసిన నివేదికను సరించి ప్రస్తావించారు. నివేదికను పురస్కరించుకొని దేశంలో బయలుదేరిన విమర్శలను పేర్కొంటూ సమాధానం చెప్పారు. అయితే బరోడా సమావేశానంతరం విద్యాప్రణాళిక అంత ఊపుగా పైకి రాలేదు. విద్యాశాఖవారు ఆ ప్రణాళికను ఆమోదించి భారత ప్రభుత్వంవారికి దాఖలుచేశారు. రాష్ట్రాలలోను సంస్థానాలలోను దీనిని పరిశీలిస్తున్నారు. సాధారణంగా ఆ మోదిస్తూన్నట్లే ఎంచవచ్చును. రాష్ట్రాలకీ, సంస్థానాలకీ వర్తించేలాను నిష్కర్షగా ఒక పద్ధతి విధించుటంకన్న స్థానికావసరాలను పురస్కరించుకొని రాష్ట్రాలు, సంస్థానాలు ప్రవర్తించడానికి వీలుగా ప్రణాళిక రచించటమేబోర్డువారి ఉద్దేశమని జోగేంద్రసింగుగారు చెప్పారు. సామాన్య లక్షణాలు, ఉద్దేశాలు, సాధనోపాయాలు మాత్రం తెలిపారు. రాష్ట్రాలకి స్వేచ్ఛ ఉంది. అమలుపరచే పూచీకూడా ఉంది.

కేంద్రప్రభుత్వం పైన వేసుకోవలసిన విష

నోటీసు

కలకత్తా మెయిలులో మద్రాసు నుండి బెజవాడకు ప్రయాణం చేసుచుండగా యీ నెల 11 వ తేదీ నెల్లూరుజామున బెజవాడలో నా లెక్కలపుస్తకాలు, రెండు అవర్జాలు, 2 రోజు పుస్తకాలు, 2 చిట్టాలు 18-10-1942 నుండి 1944 డిశంబరు ఆఖరు వరకు లెక్కలుగలవని, ఒక గుడ్డలో చుట్టి యుంచిన మూటపోయినది అని గనబడిన వారు యెవరైనా దయచేసి నాకు తిరిగి అందజేయగోరుచున్నాను. రు. 100/- లు తక్కువ కాకుండ బహుమతియున్ను ఖర్చులున్ను యిచ్చుకుందును.

జల్లు మాణిక్యాలరావు,
మర్చంటు,
చెమ్మనగిరిపేట, మచిలీపట్నం.

వధువు కావలెను

వెలకు 3 మొదలు 5వందలరూపాయలవరకు సంపాదించుచు, 32 యేండ్ల లోపు వయసుగల ధనికుడగు ఒక వెలనాడు బ్రాహ్మణ యువకుని వివాహమాడుటకు యేబ్రాహ్మణ తెగకు చెందినను చీడ భాగ్య విపత్తు లేక విద్యావతి అందవతి యగు ధారిత కావలెను. విపరములకు. జనరల్ ప్రేడింగ్ కంపెనీ, 223. గాంధీ నగర్, బెంగుళూరు సిటీ.

బహుమతి రు. 1,000

నిలిచిన ఋతుస్రావము

"మెనో లైఫ్ పిల్సు" అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో చక్కపరచును. వెల రు 5/8 "మెనో లైఫ్ స్పెషల్" ఋతుస్రావమును పెంచునే చేయుచు శక్తికలది. వెల రు. 12/4/- వ్యారంటి. "గర్భనిరోధమునకు సంపా" 5 సం॥ తాత్కాలిక గర్భనిరోధమునకు వ్యారంటి. వెల రు 5/4 నిరంతర గర్భనిరోధమునకు రు 10/4/- పిటిలను గుణములేదని నిరూపించు వారికి రూ. 1,000 బహుమతి. 3 (2-30)

KAVIRAJ L. SINGHA (A.P.M)
GAWALMANDI, LAHORE.

ఉచితము

1945 డయరీ క్యాలెండరు

మా మెట్రో న్యూగోల్డు ఆభరణాలను ప్రజలలో వ్యాప్తిపరచుటకుగాను, 1945 సం॥ రము డయరీ క్యాలెండరు ఉచితంగా యివ్వటానికి నిశ్చయించినాము. ఆభరణాల కొంటిలున్నకు, డయరీ క్యాలెండర్లకు నేడే వ్రాయుడు.

NEW GOLD SUPPLY CO
Halka No 22 (A. P.) Amritsar (Pb)

నిరాశచెందవద్దు

"అర్జున" బ్రాండ్ సిలాజిత్తు, కోల్పోయిన ధాతుపుష్టి, బలము, శక్తిని తిరిగి చేకూర్చి మీకు నూతనజీవము నొసంగును. తులము ఖరీదు రు 2/- పోస్టేజి ప్యాకింగు వేరు. పూర్తి మోతాదు రు. 10/- పోస్టేజి ప్యాకింగు వుచితము. వివరములకు:—

MITTRA & COMPANY LTD.,
Musk and Shilajeet Merchants,
Amritsar (Punjab).

కేవలము జాత్యంధత తప్ప

సిల్వర్ ఐడ్రాప్సు (రిజిస్టర్డు)

సమస్తమైన కంటివ్యాధులకు నూటికి నూరు పాళ్లు గుణమిచ్చును. రంధ్రరహిత, సమీపదృష్టి, లెంకోనూ, కరాటిటిస్, చత్వారం, మెకులు, కంటిపని వగైరాలకు మంచిది. దూరదృష్టి చిన్నది రు. 2-4, పెద్దది రు. 4/- స్పెషల్ పొటెన్సీ రు.10/- పోస్టేజి వేరు.

ప్రతి చోట యేజంట్లు కావాలి,

పయోలో (రిజిస్టర్డు) ఆరినట్టిగాని స్రావమగునట్టిగాని మూలవ్యాధిని పోగొట్టును. ఒకవారంలో గుణమిచ్చును. ఆపరేషన్ అవసరంలేదు. వెల కాంపిల్ రు. 1-8 పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి వేరు.

J. BRANDSON & CO., (A. P.)
Head Office:—Amritsar.
2a (2-57)

నెరసిన వెంట్రుకలు

రంగులు వాడవద్దు. మా వాసననూనె వాడి నెరసిన మీ వెంట్రుకలను 60 ఏండ్లవరకు నల్లపడునట్లు చేసికొనుడు. మీకంటి చూపునూడ బాగుపడును. తలనొప్పి నయమగును. తల కొంచెంగా నెరిస్తే రు 2-8, యింకా కొంచెం యెక్కువగా నెరిస్తే రు 3-8, తలంతా నెరిస్తే రు 5 లు బుద్ధి కొనుడు. మా నూనె పనిచేయకపోతే ఖరీదు రెండింతలు డబ్బు వాపసుచేస్తాం.

Vaidyaraj AKHIL KISHORERAM,
No. 34, P. O. Katrisarai (Gaya).

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, నెగ, నవాయి వ్యాధులకు. గ్యారంటీ చికిత్స: త్వాబలాగు ఉచితము. జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు, వి. రెడ్డిఅండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

'హక్కులమాటఎత్తకండి బాధ్యతలనెరవేర్చండి'

ఆంధ్రమహిళలకు శ్రీమతి సరోజిని హితవు

"చెన్నపురి, జనవరి 17: హక్కులమాట ఎత్తకండి మీ బాధ్యతల నెరవేర్చండి. మన దేశంలో పురుషులు స్త్రీకి అర్హమైన స్థానాన్నే ఇచ్చారు. గనుక, మీ భర్తలతోనూ, తండ్రులతోనూ, సోదరులతోనూ, పిల్లలతోనూ, కలసి పనిచెయ్యండి" అని శ్రీమతి సరోజినీదేవి. ఇవాళ ఉదయం రసికరంజని హాలులో జరిగిన ఆంధ్రరాష్ట్రమహిళా జాతీయవిద్యాసమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు. శ్రీమతి పొణకాకనకమ్మగారు అధ్యక్షతవహించారు శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు స్వాగతవచనాలు తెలిపారు. శ్రీ సాంబమూర్తి, శ్రీ సి. రాజగోపాలాచారి, శ్రీ టానరదిల్ శాస్త్రి, సభకు వచ్చారు. మండలాలనుండి వచ్చిన మహిళల ప్రతినిధులు సభ నలంకరించారు.

సరోజిని ప్రసంగం

శ్రీమతి సరోజినీదేవి సభాప్రారంభోత్సవంచేస్తూ ఇల్లా చెప్పింది: నారీమణులారా అయ్యలారా అని నేను మిమ్ములను సంబోధించనుగాని పురుషులారా, స్త్రీలారా, అనేపిలవదను. పేదకైపై నవకభాగమున, మీ నియంతలైన సాంబమూర్తి, రాజగోపాలాచారిగారలు అసీనులై యున్నారు. నేను వగదేశమునకుపోతే 'మా ఇటి ఆడబడచు' వనీ, ఆంధ్రదేశం వస్తే 'మా ఇంటిలో డల, వనీ అంటారు. కాని ఈ రెండుభావములలోనూ చక్కగా విడిమరచి మాట్లాడలేని నా శోచనీయస్థితికి విచారిస్తున్నాను. ఇంగ్లీషులోనే మాట్లాడవలసిన దౌర్భాగ్యంలో ఉన్నాను.

నేను తెలంగాణావాసిని. నిజమైన తెలంగాణము మాదేగాని మీరు తెలంగాణా భాషమే. తెలంగాణపు ప్రతివ్య అపూర్వమైనది. అచటి శిల్పములు, కాపనములు అసమానమైనవి. ఒరంగల్లు శిథిలములు, శిల్పములూ, మానవుడు సాధించిన వాటిలో అత్యుత్తమమైనవి. చరిత్రప్రసిద్ధమైన ఈ శిల్పములు, సంప్రదాయములు భావి ఉత్తమగతికి ఉత్తేజకారకములు. మా ప్రాంతమున చాలమంది తెలుగువారు నివసించుచున్నారు. హైదరాబాదులో ఆంధ్రమహిళాసమాజముగూడా స్థాపించారు మా మహిళా సమాజమునకు ప్రఖ్యాత అన్నతుర్రాండ్రలో ఒకరైన శ్రీమతి రంగమ్మ ఓబులరెడ్డిగారిని మీ వార్షికోత్సవములకు అధ్యక్షురాలిగా వరించి గౌరవించినారు. సమాజమువారు విద్యాభ్యుదయమునకు చక్కనికృషి చేయుచున్నారు. మా పూర్వుల ప్రతిభ మహిమోపేతమైనదన్నపుడు, మా తెలంగాణా గృహిణులుగూడా భారతదేశమందలి ఏప్రాంతపు మహిళలకు అవంతయు తీసిపోరని చెపుతున్నాను.

ఆంధ్రులమని అనుకొనుటయే గాక, విశాలభారతమొకటి యున్నదన్నమాట మీరు ఎంతమాత్రము మరువరాదు ఆంధ్రమహిళల అభ్యుదయమునే గాక, ఇరుగు పొరుగువారి అభ్యుదయమునూ, యావద్భారత కల్యాణమును, మహిళల శ్రేయమును మీరు మనసులో నుంచుకొనవలెను 'జాతీయవిద్య అన్నదేమి? దాని ప్రాధాన్యమేమి? అవకాశములేమి? వ్యక్తిగత లక్ష్యాలు ఏవి? మనము 'జాతీయము' 'జాత' అన్నమాటలకు దురర్థమును కల్పించుచున్నాము. దానిని సరిగ్గా వాడుటలేదు చాలా సంకుచిత అర్థమును ఇచ్చుచున్నాము. 'జాతి' అన్న ప్రజలలో ఒకభాగము మాత్రమేకాదు. జాతి అన్నమాటను దిగలాగి, ఒకకులమునకే వర్తింపచెయ్యరాదు దక్షిణభారతీయవనాసులందరూ భారతదేశమందలి ప్రతివ్యక్తి 'నేను భారతీయుడును, నాది భారతదేశము' అన్నభావము నలవరచుకొనవలెను. ప్రత్యేక భావములను పిడవలేదు. ఈ ఏకజాతిభావమును స్త్రీలుగూడ అలవరచుకొనవలెనో, మహిళాభ్యుదయము ఉండదు. మహిళలు ముందడుగు వేసితిమని చెప్పుకొనలేరు. ఆర్థికాభ్యుదయమునకు గాని, సంఘశ్రేయమునకు గాని దాస్య విమోచనమునకు గాని దీక్షతో పని చేయలేరు.

అందువల్ల మీరు నిర్ణయించు ఏ విద్యావిధానమునందు గాని, ఒక కులము, ఒకతెగ మాటగాక యావత్తు స్త్రీల శ్రేయమును లక్ష్యమునందుంచుకొనవలెను. మీజాతి యొక్క ఆదర్శమేమి? జ్ఞానసముపార్జనతో మనపని ఆగిపోలేదు. జ్ఞానసముపార్జన ద్వారా మన సంస్కృతిని బాగుపరచుకొనవలెను మన సంస్కృతి, మన నాగరికత ఒకనాడు గొప్పదనియే గాక నేడు గూడా గొప్పదని ఋజువు చేయవలెను. అందుకు మీ విధిని నిర్వర్తించవలెను.

ఒక చిన్నకులమునకు వర్తించునదే బాహుళ్యముగా యావద్భారతమునకు వర్తించును. నేడు ప్రపంచమున ఇంత మహాసంగ్రామము, ఇంత ఘోర రక్తపాతము జరుగుచున్నది గదా?

దీని అంతర్యమేమి! బ్రతుకు తెరువుకేగదా? విశ్వమానవ కల్యాణము గూడా మనము విస్మరించరాదు. అది దృష్టియందుంచుకొన్నపుడే మనదిచక్కని నాగరికతఅగును. అట్టి భావమును మీరు ఆంధ్రులలో బోధింప ప్రారంభించుటకు ఈ సభాంగణమునకే ఈ వేదికపైనసే మీ దేశమునందే మీ ఇంటియందే మీ రాజకీయకార్యమునకు శుభారంభము చేయుదు. మనము భారతీయులము అ బోధమును గాని పుడు. మన సంప్రదాయములను మనము విడనాడితిమి. అందువల్లనే మనకీదుస్థితి పట్టినది.

మనజాతి ప్రపంచమందలి ఏ జాతికినీ తీసిపోయినదిగాదని మీ బిడ్డలకు ఉద్బోధించి, జాతీయతను బోధించినగాని పంథము, దేశము వృద్ధికి రావు.

స్త్రీ విద్యావిధానమునకు స్త్రీల నిత్యజీవితమునకు అవినాభావసంబంధమున్నది విద్యాబోధన మనుసరించే జీవితము మారుచుండును. పాశ్చాత్య దేశములలో మనకు పోలికయేలేదు. మన దేశమున వీరనారీమణులకు విద్యావతులైన సాధ్వీమతల్లులకు కొదువలేదు. పాశ్చాత్య దేశములు దుపలె ఉదరపోషణకై హీనవృత్తులయందు ప్రవేశించు దుస్థితి మనకు పట్టదు. హిందూస్త్రీ గృహమునకు రాణి ఆగృహము ఒక పవిత్రమైన పద్ధ.

స్త్రీలకు ప్రత్యేక విద్యావిధానము అవసరము. మన దేశచరిత్ర భూగోళముల విపులముగా నేర్పవలెను. వృత్తివిద్యను చెప్పవలెను. విధిగా గృహవైద్యము, పాకశాస్త్రము, ఆరోగ్యశాస్త్రము, ప్రథమచికిత్స, శిశుపోషణ, పిండోత్పత్తి, ప్రసవము, మంత్రసానితనము, బోధించవలెను. కడుపుచాటుకుండ తీవనోపాధి కల్పించు చేతిపనులు నేర్పవలెను. వర్తమానసభలో నిర్ణయించిన జాతీయవృత్తి విద్యావిధానముపే దేశమంతటా నెలకొల్పవలెను.

7 లక్షల గ్రామాలలో 2 లక్షల గ్రామాలలో ప్రాథమిక విద్యగూడా లేకుండుట శోచనీయము గాదా. 41, 42, 43 సం॥లో ఆది మరీ క్షీణించినది. ఇది సహించరాదు 41 సం॥లో 10,850 మాధ్యమిక పాఠశాలలు, 1,87,164 ప్రాథమిక విద్యాలయములు మాత్రమే ఉన్నవి. ఈ కొరతను తీర్చవలెను. నిర్బంధ ప్రాథమికవిద్య రావలెను. ఏవిద్యకయినా, కళ మూలము. ఇప్పుడు నిర్ణయింపవలసిన జాతీయ విద్యావిధానము కళాప్రాధాన్యమైనదే. బాలికల మనోవికాసమునకు అవసరమైన సంగీతము చిత్రలేఖనము అవసరము. ఆంధ్రదేశమంతటికీ ఆదర్శ జాతీయ విద్యాసంస్థ ఒకటి అవసరము.

పరిణామిక

జాతీయ విద్యాప్రణాళిక తయారు చెయ్యటానికి పొణకాకనకమ్మ, ఉన్నవ లక్ష్మీబాయమ్మ, లక్ష్మీనారాయణ, బత్తుల కామాక్షమ్మ, ఆచార్య వెంకటరంగయ్య, కె. సుగుణమణి, దుర్గాబాయిగారలు గల ఉపసంఘాన్ని నియమిస్తూ సభవారు తీర్మానించారు.

రాష్ట్ర మహిళాసభ కార్యవర్గాని కీ క్రిందివారిని ఎన్నుకున్నారు.

పొణకాకనకమ్మ (అధ్యక్షురాలు) ఉన్నవ లక్ష్మీబాయమ్మ, బత్తుల కామాక్షమ్మగారలు (ఉపాధ్యక్షురాళ్ళు) శ్రీమతి దుర్గాబాయి (కార్యదర్శి) గు వ్వూరి సుబ్బమ్మ, ములుప్పూరి చుక్కమ్మ, జయంతి సూరమ్మ, కడుపు రామసుబ్బమ్మ, వేమూగంటి పాపాయమ్మ, శ్రీ॥లక్ష్మీబాయమ్మ, దేవులపల్లి సత్యవతమ్మగారలు.

శ్రీమతి దుర్గాబాయిగారి అభినందనములతో సభముగిసింది.

శ్రీ॥ శే॥ న్యా॥ సుబ్బారావు పంతులుగారు

జన్మదినోత్సవము

జనవరి 15: హిందూ సమాజసేవకుడు శ్రీ॥ శే॥ న్యాయపతి సుబ్బారావు పంతులుగారి జన్మదినోత్సవము నిన్న హిందూ సమాజములో జరుపబడెను ఈ సభకు శ్రీ వీరభద్రుని లక్ష్మీనరసింహమూర్తిగారు అధ్యక్షతవహించిరి. శ్రీయుతులు మద్దూరి శివరామకృష్ణయ్య, శ్రీవిడి లింగరాజు, వెన్నేటి సత్యనారాయణ, అంకరాజు శంకరరావు, డాక్టరు శివరాజు వేంకటరామారావు, రావుబహద్దరు అవసరాల రామారావుగార్లు సభలో ఉపన్యసించిరి.

శ్రీ పంతులుగారి జీవితచరిత్రను సమగ్రముగా తెలుగులో ప్రచురించుట అత్యంత అవసరమని శ్రీ శంకరరావుగారు నుడివిరి. "శ్రీ సుబ్బారావు పంతులుగారు మొదట రాజమండ్రి వచ్చునప్పటికి వారెవ్వరో ఎవరికి తెలియదు. ధనవంతుడుకాడు. చనిపోవునప్పటికి హిందూ దేశములో ప్రఖ్యాతికెక్కిన పురుషులలో నొకరు. స్వయంకృషివలన ధనమును, కీర్తిని సంపాదించి దేశమునకు అఖండమైన సేవనుచేసిరి. ముందు తరములవారికి వీరి జీవితచరిత్ర తెలియుట అత్యంత అవసరము." అని శంకరరావుగారు నుడివిరి.

వందనములతో సభముగిసెను. (స్వ. వి)

బిక్కవోలులో పశుప్రదర్శనం

బిక్కవోలు, జనవరి 16: బిక్కవోలు పశుప్రదర్శన కమిటివారి యాజమాన్యమున జనవరి 25 తేదీ తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు గ్రామంలో 'పశుప్రదర్శనము' జరుగును రైతులందరు వారి వారి పశువులను సదరు ప్రదర్శనమునకు తీసుకు వచ్చి మద్రాసు ప్రభుత్వమువారు యిచ్చు బహుమతులను పొందవచ్చును.

హిందీపరీక్షా పట్టప్రదానం

1944 ఆగస్టులో హిందీపరీక్షలయందు ఉత్తీర్ణులైనవారికి పట్టప్రదానము వాగాండ్లలో పంచాయితీబోర్డు ప్రెసిడెంటు చెరుకూరి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగిన సభలో ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యదర్శియగు ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు యిచ్చారు తుమ్మల రాఘవయ్యగారు హిందీ ఆవశ్యకతనుగూర్చి ఉపన్యసించారు.

మూడుమాసాల్లో 50 మంది మరణం

ఉ. విశాఖలో ఔషధస్థితి

తెక్కలిసంగి ఉత్తరవిశాఖ జిల్లా రైతు కాంగ్రెస్ ఔషధనివారణ కమిటీ కార్యదర్శి శ్రీ కె. హరికృష్ణ పాదాగారు ఇలా వ్రాస్తున్నారు: గత మూడు మాసాలలోను సంతబొమ్మాళి గ్రామంలో సమారు 50 మంది తుదిశ్వాసలు చాలిపోయినారు సుమారు 20 మంది భోజనానికి లేక బాధపడుతున్నారు. చనిపోయిన వారిలో ఎక్కువమంది హరిజనులు, చేనేత పారిశ్రామికులు ఉన్నారు గత సంవత్సరం గాలివానవల్ల కూలిపోయిన ఇళ్లు యిప్పటికీ బాగుపడలేదు. యీచుట్టుపక్కల గ్రామాల స్థితికూడా ఇలాగే ఉంది. 25 గ్రామాల్లో యింకా నాట్లు వేయడం కాలేదు. 18 గ్రామాల్లో విత్తనాలకుమాత్రం ధాన్యం అయినవి. బియ్యం కొనుక్కునేందుకు రైతులు భూములు అమ్ముకున్నారు. ఇక్కడ కరువుపనులు ఉచిత భోజనశాలలు ప్రారంభించకపోతే బీదలు క్షామదేవతకు బలి అవుతారు.

కార్యవర్గ సభ్యులు

1 వ పేజి తరువాయి

ఈయన 70 ఏళ్ల వాడు. ఆదుర్దాకలిగే సందర్భమేనని ఘోషుగారన్నారు.

గోవిందవల్లభ పంత్

తల తిరుగుకూడా ఉన్నట్లుండి వెన్నెముకలో నొప్పివల్ల బాధపడుతున్నారు. వైల్లో ప్రవేశించిన కొద్దిసేపటికి రెండు వేళులూ పరిలీజంచిర్పడింది. ఏదోఒక బాధపడుతున్నా కేవలం మనోధైర్యంవల్లనే ఆయన సెట్టుకు వస్తున్నారు.

అబుల్ కలాం ఆజాద్

కాంగ్రెసు అధ్యక్షుడు తూకంలో 42 పౌనులు తిగ్గాడు. పడిశెం తేలికగా పడుతోంది. నిరుడు పడిశెం జ్వరం ఆరుసార్లు వచ్చింది.

జవహర్లాల్ నెహ్రూ

ఈయనతూకం 15 పౌన్లు తిగ్గింది. వయస్సు గబగబాపైనపడుతున్నా పనకటంతచలాకీగాను ఉన్నానంటాడు. అయినా ఈయన ఆరోగ్యం కుదిందనే అనుకుంటాను. పూర్వపు చలాకీలేదు.

డా. పట్టాభి

1943 జనవరినుంచీ ఈయన మధుమేహంవల్ల చాలా బాధపడ్డాడు కాని రెండు నెల్లల్లో సయమైనది.

అసఫలీ ప్రభృతులు

మిగిలినవారు ప్రకృతం కొంచెమెచ్చుతగ్గుగా కులాసాగా ఉన్నారనే ఘోషుగారు చెప్పారు. ఆసఫలీగారు, కృపలానీగారు, నరేంద్రదేవుగారు మొదటి సంవత్సరపు జైలువాసంలో చాలా అవస్థపడ్డారు గాని ఇప్పుడు మెరుగ్గా ఉన్నారు. ఆసఫలీ గారి తూకం 11 పౌన్లు తీసింది.

చదువు, వ్రాత

వీరందరూ అహ్మద్నగరం కోటలో ఎల్లా కాలక్షేపం చేస్తున్నారంటే అందరూ చదువుకుంటూ, గ్రంథాలు వ్రాస్తూ ఉన్నారని ఘోషుగారు చెప్పారు. అజాదుగారు ఉరుదూలో కొన్ని పుస్తకాలు వ్రాశారు. జవహర్లాల్, శంకరరావుదేవు, మేహతాబ్, కృపలానీ గారలు కూడా వ్రాస్తున్నారు.

ఏం చేయబోతున్నారని అడ్గగా "వైద్యులకి అదీనుడి"నని ఘోషుగారన్నారు.

కిద్వాయిగారి అస్వస్థత

అటల్‌గారి ప్రకటన

లక్నో, జనవరి 16: "ఇప్పటి సంగతులు తెలుసుకోకుండా రాజకీయ పరిస్థితిని గురించి ఏమి చెప్పినా సమంజసం కాదు అయినా రాజగోపాలాచారిగారు మద్రాసు ఉపన్యాసాల్లోను, ఇతరత్ర, వెల్లడించిన అభిప్రాయాలు కాంగ్రెసు విధానానికి విరుద్ధంగా ఉన్నవని చెప్పక తప్పదు. క్రిప్స్‌సంప్రదింపుల్లో కాంగ్రెస్ నిశ్చయించిన విధానమును వదిలేసి తప్పకోకూడదు" అని డాక్టరు అటల్‌గారు చెప్పారు. వీరు క్రిందటివారం విడుదల అయినారు. వైనా మెడికల్ కమిషన్‌కు వీరు నాయకులుగా వెళ్లియుండిరి.

తోటిఖైదీల ఆరోగ్యము ఎట్లున్నదని అడుగగా చికిత్సశాలలో కుదరనిస్థితిలో కొందరున్నారు. వెంటనే వైద్యపరీక్షకోసం వారిని జైలునుంచి తీసుకొనిపోవాలి. అశ్రద్ధచేస్తే వ్యాధులు హెచ్చి వచ్చునని అటల్‌గారన్నారు.

లక్నోజైలులో రఫీఅహమ్మద్ కిద్వాయిగారిని చూచాను. ఆయన గుండెజబ్బు ప్రమాదమైనదని ఆందోళన పడుతున్నాను. ఆయన్ని వదిలేయాలి. లేదా లిగిన చికిత్సకోసం లక్నో మెడికల్ కాలేజీలో ఉంచాలి. సమర్థులైన వైద్యులు ఎప్పుడూ కనిపెట్టుకో ఉండవలసిన స్థితిలో ఆయన ఉన్నారని అటల్‌గారు చెప్పారు. కిద్వాయిగారికి మామూలుగా సంలేనపాడే వైద్యసహాయం జైల్లో లభిస్తుంగా అని అటల్‌గారు శంకించారు.

ఈ విషయాలను గురించి ప్రభుత్వానికి వ్రాయదలచుకున్నట్లుగా అటలు గారు తెలిపారు.

కాంగ్రెసు అభ్యర్థి



శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు

స్టేటుకౌన్సిలు ఎన్నిక

ఆనంతపురం నుంచి శ్రీ పి. బి. కొండప్పశెట్టిగారిలా వ్రాస్తున్నారు:

ఢిల్లీ స్టేటుకౌన్సిల్ మద్రాసు కౌన్సిట్యూయన్సీలో ఎలెక్షన్‌లో కాంగ్రెసు తరఫున శ్రీ మొసలికంటి తిరుమలరావుగారిని నిలిపి పుడుట తెలిసియే వున్నది. ఇంతవరకూ ఈ అభ్యర్థి ఢిల్లీశాసనసభలో సభ్యులుగా వుండి దేశాభ్యుదయానికి పాటుపడినవిషయం అందరికి విదితమే. ఒకప్పుడు కాంగ్రెసుపార్టీతో సంబంధము కలిగివుండిన శ్రీ పి. యస్. భావ్యంశెట్టిగారు ఏకారణముచేతనో కాంగ్రెసును త్యజించి, ప్రస్తుతము కాంగ్రెసు ప్రతికక్షిగా స్టేటుకౌన్సిలుకు నిలిచివుడటం ఎంతయూ విచారకరం. ఇది చాలదేమోయని ఇతని అభ్యర్థిత్వాన్ని ఆర్యవైశ్యమహాసభ కార్యనిర్వాహకవర్గమువారు ఆమోదించి, శ్రీ భావ్యంశెట్టిగారికే వైశ్యులందరిపోట్లను యివ్వవలసినదిగా ఆర్యవైశ్యమహాసభవారితరఫున తీర్మానించి వ్యవహరించడం కడుశోచనీయంగా వుంటున్నది. ఈ ఇద్దరి అభ్యర్థులమధ్య శ్రీ భావ్యంశెట్టిగారినే బలపరచుమని తీర్మానించుటయందు కేవలం వైస్యుడనే కులతత్వము తప్ప, దేశాభ్యుదయకరమైనటువంటియూ, విశాలమైనటువంటి భావాలు వారి హృదయములో చోరలేదని వినేకులైనటువంటి వైశ్యసోదరులందరూ ఇప్పటికి గమనించియే వుందురు.

ఈ విధముగా తమ ఇష్టము వచ్చినట్లు తమ అనకూలములకు అనుగుణముగా వుంటున్నట్లు నిర్ణయించుకున్నా కాంగ్యసంఘము వారు ప్రస్తుతము రాజకీయమునకు సంబంధించిన ఈ ఎన్నికలలో చురుకు కలిగించుకొని, దేశములో అతి ఉత్కృష్టమైనటువంటియూ, లోజనీయమైనటువంటియూ కాంగ్రెసు సంస్థ తరఫున నిలువపెట్టబడిన అభ్యర్థికి విరుద్ధముగా నిలువబడినటువంటియూ, ఏ పార్టీకిన్నీ కట్టుబాట్లనున్నూ లోబడనటువంటి శ్రీ భావ్యంశెట్టిగారిని సమర్థించి ఓట్లు సమర్పించి తీర్మానించి ప్రాబల్యము చేయుచూడుటవలన పైకార్యనిర్వాహకవర్గమువారికి ఇట్లు తీర్మానించుటకు కాన్‌స్టిట్యూషనల్‌గా ఏలాటి అధికారము లేదనియూ, వైశ్యసభ్యులు అది ఏ విధముగా బంధింపజాలదనియూ నేను నూచించవలసివచ్చినది. పైతీర్మానములో ఔచిత్యముగాని, దూరదృష్టిగాని వున్నట్లు అనుపించడంలేదు.

జిన్నాప్రసంగం

1 వ పేజి తరువాయి

ఒక ప్రత్యేకజాతివారని వాదించుటకు వీలులేదని ఆక్షేపిస్తున్నారు. కాని, హిందువులు మహమ్మదీయులు కలిసి ఒక్కటే జాతిగా పరిగణింపబడుతూ ఉండవలెనే సిద్ధాంతం చాలా అవకతవకగా ఉంది. మహమ్మదీయమతంలో యెవడైన హిందువు చేరినట్లయితే, అట్టివానిని హిందూ సమాజం పూర్తిగా బహిష్కరిస్తోంది. కాబట్టి హిందువులకు మహమ్మదీయులకు సమాన వ్యవహారసంబంధాలు లేవు. పోనీ, వోట్ల లోను ఎన్నికలలోను చూద్దామా అంటే, ఒక్క మహమ్మదీయు వోటరకు ముగ్గురు హిందూ వోటర్లు చొప్పున ఉన్నారు. వోట్ల బలంలోకూడా హిందువులకు మహమ్మదీయులకు చాలా వ్యత్యాసంఉంది

గత 25 సం॥లనుంచీ గాంధీజీయన్నూ కాంగ్రెసువారున్నూ స్వరాజ్యం సాధించడానికి ఒకపంథా అనుసరించారు. కాని, యింతవరకు వారు ఒక్క అడుగు ముందుకు వేయలేకపోయినారు. కనుక, ముస్లీంలీగు యీరోజున చెప్పేది ఏమిటంటే - తగిన విధంగా స్వరాజ్యం సాధించనప్పుడు మేము దారివగిస్తాం. రండి అంటోంది. మహమ్మదీయులు దయా, ముస్లీంలీగును అభినందించి దానికి నియమబద్ధులై యుండవలెనని హెచ్చరిస్తున్నాను

నేటి సాయంకాలం జమైతుల్ క్వామ్ సంఘంవారు జిన్నాగారికొక సన్మాన పత్రమును యీ 500 లు రొక్కం దక్షిణగాను సమర్పించారు

మనట్లు నిర్మించుచున్నా కాంగ్యసంఘమువారు ప్రస్తుతము రాజకీయమునకు సంబంధించిన ఈ ఎన్నికలలో చురుకు కలిగించుకొని, దేశములో అతి ఉత్కృష్టమైనటువంటియూ, లోజనీయమైనటువంటియూ కాంగ్రెసు సంస్థ తరఫున నిలువపెట్టబడిన అభ్యర్థికి విరుద్ధముగా నిలువబడినటువంటియూ, ఏ పార్టీకిన్నీ కట్టుబాట్లనున్నూ లోబడనటువంటి శ్రీ భావ్యంశెట్టిగారిని సమర్థించి ఓట్లు సమర్పించి తీర్మానించి ప్రాబల్యము చేయుచూడుటవలన పైకార్యనిర్వాహకవర్గమువారికి ఇట్లు తీర్మానించుటకు కాన్‌స్టిట్యూషనల్‌గా ఏలాటి అధికారము లేదనియూ, వైశ్యసభ్యులు అది ఏ విధముగా బంధింపజాలదనియూ నేను నూచించవలసివచ్చినది. పైతీర్మానములో ఔచిత్యముగాని, దూరదృష్టిగాని వున్నట్లు అనుపించడంలేదు.

వెల్‌కంహోటల్

అండ్ రెస్టోరెంటు
గాంధీనగర్, బెజవాడ

బోర్డింగు:- లాడ్జింగ్

ప్రయాణీకుల సౌకర్యార్థము సర్వ సౌకర్యములు గల గదులు కొత్తగా 2 వ అంతస్తుపైనకూడా కట్టబడినవి.

ప్రొప్రైటరు:—సి. లక్ష్మణరావు.

ఒంగోలు పశువులసంత సంఘము

పైసంఘమువారు ప్రత్యేక సదామేళము 27-1-45 సాయంత్రము గం. 5 లకు ఒంగోలు పశువైద్యశాలలో జరుగును. గాన మెంబర్లు పల్లెం రాప్పారిచలు.

ధారాగోపాలశాస్త్రి, అధ్యక్షుడు

విషయములు:—1 సంఘనిబంధనములోని సవ్యం నియామకములో మార్పులు చేయుట 2 కోశాధికారి ఖర్చు పర్చుట. కోశాధికారిని ఎన్నుకొనుట. 3. ఇంకా ఇతర విషయములు.

వేనకువేలమంది బ్రతికి బైటపడ్డారు!

వైద్యాచార్యులు.

మీరుమాత్రం యెందుకు కాగూడదు?

దగ్గు, తట్టినము, క్షయ, శీతవాతంతో బాధపడిన వేనకువేలమంది రోగులు మా అద్భుతమైన టానిక్ సేవలమలో వాడి మృత్యుముఖమునుండి తప్పించుకొనియున్నారు. కరిం కురంగు లేహ్యం (Black Monkey Extract) పునర్‌యౌవన దాయకమగు గుణములకు ప్రసిద్ధిగాంచిన వల్లకోతియొక్క మజ్జగ్రంథులు, ముఖ్యావయవములనుండి శాస్త్రీయముగా తయారుచేయబడినది. ఆలస్యము కాకమునుపే, వ్యాధి ముంచుకవచ్చి రోగిని నిరాశస్థితికి తీసికొని పోకమునుపే, యీ టానిక్ వాడి తమ్ము తాము కాపాడుకొనుడు.

కే.పి. కుమార కరూపి ఖరీదు పౌ॥ 1-కి రు5/-లు. ప్యాకింగ్ పోస్టేజివేరు. వి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

Bharatha Vaidya Sala, (Regd.)
CHALAKUDY A. O. & P. O. COCHIN STATE.

బి.ఎస్.ఎ. బైసికిళ్లు ఎందుకు తేలికగా ఉంటాయి.

సౌఖ్యదాయక సవారికి బి ఎస్ ఎ. బైసికిళ్లు. మందకొడిపోర్కులు, యిరుకీలు, రెండుదాగుడుల సమబలువు, వీలిలైన్, ఇదే బి.ఎస్ ఎ. బైసికిళ్ల సౌఖ్యదాయక సవారికి ముఖ్య కారణములు. ఈ సైకిళ్ళపోర్కులు పిరుదులకిరిచియున్నపుడు మీ దేహమును ఆదరించువు. పిరిచు మూర్తి సైకిళ్లయొక్క ద్వారాన్నుసరించిపెట్టుట ఇదివరాలాటిదైనది. ఇంకా సైకిళ్లపై ఎవరేడు సప్పుడు మీ దేహము అదరిన. కొంతకాలమవగానే సైకిళ్లపై మీ దేహము అదరిన సైకిళ్లు మీ దేహమును ప్రయత్నించును.

ఈ ఫ్రాసెలు మీ ఇష్టము మేరకు మీరు మీ సైకిళ్లలో సరిచేసుకొనుటకు గాను పుస్తకం ఉచితంగా పంపబడును. వివరాలకు

BSA

బి. ఎస్ ఎ. మోటారు సైకిళ్లు
మిరియం బైసికిళ్లు

ప్రతిమిరియాగము దాటికి రావలసిన కష్టతరమైన ఎక్కువ ఎత్తుగా సులువుగా సులువును.

మణియార్డర్ల దగా

గుమాస్తాకు 2 సంవత్సరాల శిక్ష

గుంటూరు, జనవరి 15 "ఈ చిన్నవాడు ఉద్యోగములో ప్రవేశించింది మొదలు దుర్మార్గముగా, ఏ విధమయిన అదుపు ఆజ్ఞలూ లేకుండా, పనిచేసినట్లు నాకు కనబడుతున్నది ఏ స్థితిగతులలో ఈ దుష్ప్రవర్తనకు ఇతడు లోబడ్డాడో చెప్పడానికి నాకు సాక్ష్యములు కావు. అయినా సందర్భములు మొత్తము 750 రూపాయల వరకున్నూ ఈతడు దోషి అని ఈ వాదు నేను తేలుసుకొన్నాను. ఇతడు చేసిన నేరములు ఘోరములు సందేహములేదు. అయితే ఇతగాడి వయస్సున్నూ, యితని పరిస్థితులున్నూ, కొద్దికాలము కిందటనే ఒకానొక ఆఫీసరు తన మాతైను పెండ్లి చేసుకోవడమున్నూ ఇతడు తిన దిన పవర్తనను మార్చుకొంటాడు అని చెప్పడమున్నూ చూస్తే 2 సంవత్సరాల కఠిన శిక్ష చాలునని పిస్తూ ఉంది" అని గుంటూరుజిల్లా అసిస్టెంటు సెషన్సు జడ్జి రజా ఆలీగారు గుంటూరు హెడ్ పోస్టాఫీసులో గుమాస్తా పనిచేసిన గుడివాడ వాస్తవ్యుడు పద్దూ స్వామిపై ఆరోపణ తెచ్చిన నేరములో తీర్పు చెప్పినారు 2 సంవత్సరాల కఠిన శిక్ష యున్నూ, 580 రూపాయల జుర్మానా యున్నూ విధించినారు. జుర్మానా చెల్లించకపోయేట్లయితే మరి అయిదు మాసముల కఠిన శిక్ష అనుభవించవలెను

ఈ నేరములో పదకొండుమంది ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించడము అయినది. డిఫెన్సు తరపున ఎవరినీ విచారించలేదు. ఈ సర్వజోట్లు గుంటూరు హెడ్ పోస్టాఫీసులో మనియార్డర్ గుమస్తాగా పనిచేస్తూ పోర్టర్షిపీసి పోస్టాఫీసు సొమ్మును అపహరించినాడు. నేరములు 1943 జులై నుంచీ ఆరంభించినాడు.

స్మారక సభలు

తెనాలి, జనవరి 18: త్యాగరాజస్వామి, నారాయణదాసుగారల చిత్రపటములు రథముపైనుంచి ఊరేగింపు జరిపి, పుష్పములతో పేళ్ళతో నిన్న ఉదయము ఊరేగించి, పురప్రముఖులు పలువురు పాల్గొనిరి.

మధ్యాహ్నము 3 గంటకు బహిరంగ సభ జరిగినది. సంగీతవిద్వాంసులు ఉపన్యసించిరి. పాటకచేరి హరికథా కాలక్షేపము కావించిరి.

నేడు శ్రీ నారాయణదాసుగారి స్మారక సభ జరిగినది. వారి శిష్యులు వారి జీవిత విశేషములను గురించి ఉపన్యసించిరి. సానుభూతి తీర్మానము కావించినమీదట శ్రీ దాసుగారి పద్యోత్సవము ఆంధ్రులెల్లరు జరుపవలె నని నిశ్చయించిరి.

తెనాలి తాలూకా పెద్దూరి వాస్తవ్యులు చదలవాడ అచ్చయ్య చౌదరిగారి అకాలమరణమునకు చింతించుచూ సభవారు సంతాప తీర్మానము కావించిరి.

ఆంధ్రరాష్ట్ర షెడ్యూల్డు జాతుల వర్కర్ల సమావేశము గుంటూరులో శివరాజుగారి అధ్యక్షతను జనవరి 22 న జరుగనున్నది.

ధనుర్మాస ఉత్సవములు

బళ్లారి, జనవరి 18: ఇచటి ఆర్యవైశ్య యువజనసంఘమువారు 10 తేదీ మొదలు 12 తేదీవరకు దినమును సభలుతీసి ధనుర్మాస ఉత్సవములు జరిపిరి. జీవితములో స్త్రీకర్తవ్యము గురించి శ్రీ వరలక్ష్మి దేవిగారును వసంతమ్మగారును ఉపన్యసించిరి. రెండవనాడు భారతైశ్వర్యోదయ ప్రణాళికను గురించి డి యల్. గంగాధరశెట్టి మున్నగువారు ఉపన్యసించిరి. కడపటి దినమున జాతీయకులు వారి కర్తవ్యము అను విషయమై శ్రీ పజ్జూరి తిమ్మమున్నగువారలు ఉపన్యసించిరి.

21-వ ఆంధ్ర రాష్ట్ర వైద్యమండలి మహాసభ

తెనాలి, జనవరి 13: ఫిబ్రవరి 17, 18, 19 తేదీలలో 21 వ ఆంధ్రవైద్యమండలి మహాసభలు తెనాలిలో జరుపుటకు ఆహ్వాన సంఘము ఏర్పాటైనది సభా ప్రారంభ కులంగా ఉయ్యూరు కుమార రాజాగారిని ప్రదర్శనము నారంభించుటకు యం. వి. రంగారావుగారిని పతాకోన్నయనకు మణి ద్రవిణమూర ముఖర్జీగారిని ఆహ్వానించినిశ్చయించిరి.

ఈ సందర్భముననే ఆంధ్ర రాష్ట్ర శాసన వైద్య మహాసభలుకూడా జరుపనిశ్చయించిరి.

కొత్త అడ్వొకేట్లు

శ్రీ కొవ్వూరి కృష్ణమూర్తి పి సుబ్బరామయ్యనాయుడు, ఇ. జె ఫ్రాన్సిస్, పి. రంగనాయకులు, కె. ఎస్ శ్రీనివాసన్, సి యస్. శేషాద్రి, వి. బాలకృష్ణ ఇనాడిగారలు 15 తేదీన మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగా చేర్చుకొనబడ్డారు.

ప్లీడర్ సనద్ రద్దు

శ్రీ పిల్లిపుర్తి లోగిస్టు గేడ్ పీడకుడు యింటుదగ్గర ఖర్చులకు మించి లాగినాడని, మద్రాసు హైకోర్టువారు సనదును రద్దుచేశారు.

వీరబల్లె హింస నేరము

బసాబీ-ఉస్మాన్‌ల సాక్ష్యము

కడప, జనవరి 16: వీరబల్లె హింస నేరములో ప్రాసిక్యూషన్ తరపున ఒక టవ సాక్షి బసాబీ యిచ్చిన సాక్ష్యము 16 వ తేది పత్రికలో ప్రకటించడము అయినది.

ఈ సందర్భములో క్రాస్ ఎగ్జామినేషన్ ప్రశ్నలకు బసాబీ ఇచ్చిన జవాబులు.

"నన్ను కొట్టిన రోజున ఈ ముద్దాయిలు నాపాహెబ్‌ను అరెస్టు చేయడానికి వచ్చినారు. ఆ సందర్భములో అనగా నా యింటికి వచ్చినప్పుడే మొదటి సారి వారిని నేను చూచినాను. డిప్యూటీ కలెక్టరుగారు నా యింటి దగ్గరకు ఎప్పుడూ రాలేదు. ముద్దాయిలను వరుసగా నిలుచోపెట్టి నన్ను కొట్టిన వారిని చూపించమని అడగలేదు. ఏడుగురు ముద్దాయిలు ఒకరితర్వాత ఒకరు నా యింట్లో జొరబడి నన్ను బయటికి ఈడ్చినారు. కొందరు నా చేతులుపట్టుకొని లాగినారు. కొంతమంది వెనుక నుంచి త్రోసినారు నాలుగు సంవత్సరాలకు పూర్వం ఈ సబ్ ఇన్‌స్పెక్టరే మా యింటికి దొంగసారాయి కేసు విషయములో జప్తీచేయడానికి వచ్చినాడు. ఆ సందర్భములో నన్ను రెండు నెలలు జయిలుకు పంపించినారు. నా సాహెబ్ ఒక నెల రాయచోటి జయిలులో రిమాండులో ఉన్నాడు. అప్పుడు కూడా మా గుడిసెను తగుల బెట్టినారు. ఎవరు తగులబెట్టినారో చెప్పలేను"

ఈ క్రాస్ పరీక్ష అయిపోయిన తరువాత ప్రాసిక్యూషన్ పక్షాన రెండో సాక్షి మహమ్మద్ ఉస్మాన్ సాక్ష్యము ఇచ్చినాడు. మొదటి సాక్షి చెప్పిన విషయాలనే చాలా వరకు చెప్పి యీ విధముగా అన్నాడు.

ఏదో ఒక శనివారము నాడు - నన్ను కొట్టిన రోజున - గింజలు తెచ్చుకోడానికి పూరికి పోయినాను. పదకొండు గంటలప్పుడు నా యింటికి వచ్చినాను. ఇంట్లో ఎవరూ లేరు కుంచెలు అన్నీ పగిలిపోయి ఉన్నవి. బయటికి పోయి ఒక వంకను చూచే సరికి నా భార్య పోలీసువారి వెంటపోవడము - వారి వెంట నా పిల్లలు ఏడుస్తూ పోవడమూ నాకు కనపడ్డది. వెంటనే నేను అక్కడికి పరుగెత్తుకొంటూ పోయినాను. ఏడుగురు ముద్దాయిలున్నూ మిలటరి దుస్తులతో ఉన్న మరి యిద్దరున్నూ కనుపించినారు. 2, 3, 4 ముద్దాయిలు నా చేతులకు బేడీలు వేసినారు. 7 వ ముద్దాయి వంకట స్వామి నా మీద రాయి విసరినాడు. అది నా నడి నెత్తిన రగిలింది. వెంటనే 5 వ ముద్దాయి కాసీం పీరాన్ కర్రతో నా మెడ మీద కొట్టినాడు. నేను క్రింద పడిపోయినాను. ముద్దాయిలు అందరూ కాళ్లతోనూ చేతులతోనూ కర్రలతోనూ నన్ను కొట్టినారు నాకు తెలివి తప్పిపోయింది. నన్ను ఒక వంక దగ్గరకు తీసుకొనిపోయి నాడేహాము మీదనూ నా ముఖము మీదనూ నీళ్లు పోసినారు. నేను కట్టుకొన్న గుడ్డను ఊడదీసి వంకలో దాన్ని ఉతికి నెత్తురు మరకలను పోగొట్టినాగు, నన్ను బట్ట లేకుండానే బట్టుపల్లె వరకూ తీసుకుపోయినారు. నేను ఎంతగా బ్రతిమాలినా కట్టుకోడానికి గుడ్డ యివ్వలేదు. వీరబల్లె పోలీసుస్టేషనులో ఇన్‌స్పెక్టరుగారి గదిలో నుంచి డబ్బుల చప్పుడు ఏడ్పు వినపడ్డవి. నా భార్యను వదిలిపెట్టిన తరువాత నా దగ్గరకు వచ్చినారు. నన్ను కొట్టి బలవంతముగా నా జోటన వేలిముద్రను తీసుకొన్నారు. మరునాడు పది గంటలకు ఒకానొక ముద్దాయి ఇమాంసాహెబ్‌గారు నా దగ్గరకు వచ్చి "మేము నిన్ను హత్య చేయలేదు. మేము ఏమి చెప్పమంటే అదే విధముగా నీవు మేజిస్ట్రీటు ఎదుట చెప్పవలెను నీవు అట్లా చేస్తే పది రూపాయలు నిన్ను రిమాండులో ఉంచి విడిచి పెడుతాము. అట్లా చెప్పక పోయేట్లయితే నీ భార్యను జయిలుకు పంపిస్తాము" అని బెదిరించినాడు. పోలీసువారు కొట్టలేదు అనిన్నీ రాళ్ల మీదపడితే తలకు గాయము తగిలిందనీ చెప్పమన్నారు. అదే విధముగా నేను లక్కిరెడ్డిపల్లి మేజిస్ట్రీటుగారి ఎదట చెప్పినాను. నేను లక్కిరెడ్డిపల్లె జయిలులో రిమాండ్‌లో ఉండగా నన్ను డిప్యూటీ కలెక్టరుగారు రాయచోటికి పిలిపించినారు. వారి ఎదట నిజంగా జరిగిన వృత్తాంతము అంతా తెలియ జెప్పినాను. నా స్టేటుమెంటు రికార్డుచేసి డాక్టరుగారి దగ్గరకు నన్ను పంపించి నా గాయాలను చికిత్స చేయించినారు."

క్రాస్ పరీక్షలో ప్రశ్నలకు ఈ విధముగా జవాబులు చెప్పినాడు.

"నన్ను కొట్టి నట్లుగా చెప్పవద్దన్నందువల్ల లక్కిరెడ్డిపల్లి సబ్ మేజిస్ట్రీటు ఎదట నేను చెప్పలేదు. రాయచోటి డిప్యూటి కలెక్టరుగారి యెదుట హాజరు పెట్టే వరకున్నూ నిజ వృత్తాంతము ఎవరితోనూ చెప్పలేదు. నా మీద అసత్య నేరము గంసలు పెట్టినట్లు తెలుసును. అతడూ నేనూ మాట్లాడడము లేదు. నా చేసులకు సంకెళ్లు వేసిన తరువాత నేను ఎవరినీ తిట్టలేదు. కొట్టలేదు. నన్ను వీరబల్లెకు పొమ్మనితోయనూలేదు. నేను రింద పడకూలేదు. రాయి విసరడము నుంచి తలకు గాయము అయిందని నేను డిప్యూటీ కలెక్టరుగారి ఎదట చెప్పలేదు."

ఈ కేసు మళ్లీ 21 వ తేదీకి వాయిదా వేయడము అయింది. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు యం. నేసాద్రిగారున్నూ ముద్దాయిల తరపున ప్లీడరుగా సీతారామయ్యగారున్నూ పనిచేస్తున్నారు.

రవాణా సౌకర్యాలు అభివృద్ధి పథకం

బెంతాల్‌గారి ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 15: యుద్ధానంతరం రవాణా పథకనిర్మాణసంఘం సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇండియాప్రభుత్వ రవాణాసభ్యులు ఎడ్వర్డు బెంతాల్‌గారు కమిటీ లక్ష్యాలను ఇలా వివరించారు.

రోజురోజుకూ పెరిగిపోతూ వున్న భారత అవసరాలకు అనుగుణంగా వీలైనంత తక్కువ మూలధనంతో, కాలవాడకగా రవాణాసౌకర్యాలను కలిగించడమే ఈ కమిటీ లక్ష్యము అయితే ఈలక్ష్యాన్ని నిర్ణయించుకోవడంలో, వ్యవసాయం, పరిశ్రమ, ఆరోగ్యం మొదలగువాటికి సంబంధించిన ప్రణాళికలన్నీ రవాణా సౌకర్యాలు మీదనే హెచ్చుగా ఆధారపడి వుంటుందన్న సంగతిని కమిటీ గుర్తించకపోలేదు అన్నిజిల్లాలు, అన్నిగ్రామాలు అందిపుచ్చుకున్నట్లుండాలి.

కొత్త రవాణామార్గాలను నిర్మాణం చేయడంలో ఈ కమిటీ గమనించే అంశాలను ఇలా ప్రకటించారు.

"మా మూలరోడ్లు మన అవసరాలకు తగ్గట్టుగా పనిచేయకలిగివుంటే రైలుమార్గాన్ని రోడ్డుకు పత్యామ్నాయంగ చేయడం అర్థంలేనిపని. ఏదో ఒకమార్గాన రవాణా జరిగిపోతూ వుంటే ఒకదాని కొకటి పోటీగా వుండేటట్లు మార్గాలకు, ప్రబల కారణాలవుంటే గాని నిర్మించము."

రైలుమార్గాలకూ-రోడ్డుకు గల పోటీని గురించి బెంతాల్‌గారు ఇలా చెప్పారు: చార్జీలనూ, మార్గాలను, రవాణా సామగ్రి వీటితోబాటు రాష్ట్ర రవాణా కంట్రోలరులు పెట్టే పని మరతులతో రైలు-రోడ్డు రవాణాల సమన్వయం చేయడమే ఇండియా ప్రభుత్వ విధానం. రాష్ట్ర రవాణా కంట్రోలరు చలాయించవలసిన అధికారం విషయమై కేంద్రరాష్ట్రముల సంప్రతింపులపై కొన్ని సూత్రములు నిర్ణయింపబడును.

వీటిని సాధించడానికి విశాల దృక్పథంతో విషయపరిశీలన గావించాలి రవాణాసమస్య అంతా ఒక్కటిగా భావించి పనిచేయాలెగాని, దేనికి దాన్ని విడివిడిగా చర్చించడానికి వీల్లేదు దేశానికంతకూ ప్రయోజనకరంగా వుండేలాగ రవాణామార్గాల సేకరణ చేయాలి ప్రత్యేకవర్గాల ప్రభుత్వంగానీ, వ్యక్తులుగానీ లాభాలసౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఆలోచించరాదు.

మరోవిషయం కూడా జ్ఞాపకం వుంచుకోవాలి. మన ధోరణి, పద్ధతి విజయవంతమైతే రాబోవు సంవత్సరాల్లో భారతదేశం ప్రపథమంగా రవాణాసౌకర్యాలను తగినట్టుగా పరిపడ అనుభవించ గలుగుతుంది

మనం అన్నిమార్గాలనూ అభివృద్ధి పరిచి వాటిని బాగా వుపయోగించుకొని భారతదేశం శాంతికాలంలో సమగ్రాభివృద్ధిని పొందడానికీ, మళ్లీయుద్ధం అనేది వస్తే అప్పటి అసాధారణ పరిస్థితులు నెదుర్కొనగలిగేవు టానికీ తగిట్టుగా చేయాలి"

తిరువాడిలో త్యాగరాజోత్సవాలు

తిరువాడి, జనవరి 16: ఈ నెల మొదటి తేదీనుంచి ఐదవ తేదీవరకూ త్యాగబ్రహ్మోత్సవాలు దివ్యంగా జరిగాయి పచివోత్తము సర్ సి. పి. రామస్వామయ్యగారు ప్రారంభోత్సవం జరిపారు. 3 వ తేదీన ఆరాధనోత్సవం జరిగింది. ఆరోజున సర్ సి పి రామస్వామయ్యగారు తిరువాన్మూరు ప్రభువుల ఆనతిపై ఆధాధనకు రెండు వేల రూపాయలు ఇచ్చారు ప్రతిసంవత్సరం ఇటాగే ఇస్తూవుండవలసిందిగా ప్రభువులు ఉత్తరువు చేశారట

ఈ ఉత్సవాలకు శ్రీ ఉయ్యూరు కుమారరాజా, శ్రీ రామచంద్ర అప్పారావు బహదూర్‌గారలు విచ్చేసి, ఐదురోజులూ ఉన్నారు త్యాగరాజస్వాముల నిత్య పూజానిధికి గాను నాల్గవరోజున మాటపదార్థు చెరుపూరు నాగరత్నమ్మదాసురాలికి సమర్పించారు. ప్రతిసంవత్సరం ఇట్లాగే ఇస్తూండడానికి ఇచ్చుకొన్నారు.

ఒంగోలు గిరర్నమెంటు ప్రైమరీ సూక్లులవార్షికోత్సవము ఇటీవల జరిగినది. చెన్నైలగంటి సూర్యనారాయణగారు రచించిన ఆంధ్రప్రతిభ లేక కృష్ణదేవరాయలు అను నాటకములోని కొన్ని అంకములాడిరి.

బర్మా కాందిశీకులసంస్థ ద్రవ్యాపహరణ కేసు

స్టేటుకాన్సిలు సభ్యుని నిర్బంధం

కలకత్తా, జనవరి 16: బర్మా కాందిశీకులసంస్థ ద్రవ్యాపహరణ కేసు నిమిత్తం పోలీసులు వెదుకుచుండిన స్టేటుకాన్సిలు సభ్యుడు రిజైకరీమ్ అను నతడు నిన్న అలిపూరుజిల్లా అడిషనలు మేజిస్ట్రేటు ఎదుట శరణాజొచ్చాడు. మేజిస్ట్రేటు ఆతనిని జనవరి 22 వ తేదీవరకు రిమాండులో నుంచాడు ఈ రిజైకరీమ్ ఆతనితండ్రి ఖాన్ బహదూర్ అబ్దుల్ కరీమ్ అను వారి ఉనికి తెలిపేవారికి వెయ్యిరూపాయలు బహుమతి యివ్వబడునని కలకత్తా ప్రత్యేక పోలీసు డిప్యూటీ కమిషనరు గత వారమే ప్రకటించియుండెను. (అ. ప్రె)

దామెర్ల రామారావు స్మారకభవన నిధి వసూళ్లు

సుప్రసిద్ధ చిత్రకారులను శిల్పశేషులను దామెర్ల రామారావుగారిపేరట భవనము నొకదానిని నిర్మించుటకు ఏర్పాటు చేయబడిన రామారావు మెమోరియల్ బోర్డుపక్షాన శ్రీ విన్నా అప్పారావుగారు కార్యదర్శి శ్రీ అప్పారావుగారి కృషివలన ఈ నెల 10 వ తేదికి రు 5,272 రూపాయలు వసూలయింది. కాకినాడలోని శ్రీ పి. బాబూరావుగారు రు 500 ఇచ్చారు. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు రెండువందల రూపాయలున్నూ, శ్రీ పాములపాటి వెంకటకృష్ణయ్య చౌదరిగారు నూటపదహార్లు ఇచ్చారు. డా॥ సి. ఆర్. రెడ్డి, శ్రీ పి. వి. రాజమన్నారుగార్లు చెరో నూటపదహారు రూపాయలూ ఇచ్చారు.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 17:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సుపోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినప్పు డిలివరీ 64-12-0 65-8-0 వేరుసెనగ మూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంధి) 1-కి తెక్కురకం 170-0-0 ఎక్సుపెల్లర్ (పేల్చుటకు తోడు) 174-0-0 175-0-0 కొబ్బరికాయలు (ఎలోనురకం) 1100-కి 130-0-0: 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 202-0-0. తవ్కెర: కాన్పూరు 51-0-9 51-11-0.

బంగారు. వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి (బిల్లరధర) 51-8-0 పెట్టా బంగారు తులం 74-6-0. నీమవెండి తులము 100-కి (రెడి) 130-8-0 తూం వెండి 1-కి 1-5 6. పేల్చుటకు ప్రత్యేకం.

నూలుధరలు

మదురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-0-3. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 10-0-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-8-6. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 26-7-0. కోయంబతూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 13-1-3. 40 నెం. కామధేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కొత్తరి మొదటిరకం (5 పౌ) 19-8-6. 60 నెం కాప్సిన్ (5 పౌ) 19-8-6. 80 నెం, ఇతర రకాలు (5 పౌ) 26-7-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 35-1-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, జనవరి 16.

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25½	25½
వాయిదా	25¼	25¼

బంగారు

నున్నతమైన బంగారుకడ్డీలు పౌను 1-కి

హాజరు	పా. 8-8-0	పా. 8-8-0

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, జనవరి 16:

	నిన్నటిధర	నేటి ధర
వేరుసెనగలు బొంబాయిండల్ నప్పు – ఇండియా చార్టుకోస్తా నరుదు టన్ను 1 కి నామమాత్రం		
	పా. 31-0-0	పా. 31-0-0
డిటో పశ్చిమకోస్తా నరుకు టన్ను 1 కి నామమాత్రం		
	పా. 31-10-0	పా. 31-10-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జనవరి 16

న్యూయార్కు దూది: జనవరి 22.07 / 22.07 మార్చి 22.22/ 22.23 మే 22.10/ 22.10 జూలై 21.79 / 21.79 అక్టోబరు 21.17 / 21.17 డిసెంబరు 21.13 / 21.13 జనవరి 21.07 / 21.07 మార్చి 20.97 / 21.01 మే 20.85 / 20.90.

మిడ్లింగ్ హాజరు	22.56
మార్చి (గరిష్టధర)	22.23
(కనిష్టధర)	22.14

బొంబాయి వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	21.74
నిన్న ..	21 79
నేటి ముగింపు వెం	21 79
నిన్న ..	21 69

జనవరి 17: బొంబాయి ధరలు:

	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
జరిలా దూది మార్చి	449-12	450-8
.. మే	458-4	459-0
వెండి హాజరు	128-12	129-7
.. సెటిల్మెంటుబటువాడా	128-10	129-7
బంగారు హాజరు	73-15	74-3
.. సెటిల్మెంటుబటువాడా	74-1	74-3
నవరను	50-12	51-0

మదరాసు రేడియో

జనవరి 19 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-30 పి. యస్. రాజలక్ష్మి. మ॥ 1-0 రేడియోమహిళామండలి (తెలుగు) మ॥ 2-10, సా॥ 7-15 వి. వి. లక్ష్మణన్. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5-30; రా॥ 8-15 జి. యస్. దండపాణి (వీణ) రా॥ 8-0 గ్రంథపరిచయం(జి. వి. కృష్ణరావు) రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 రసతరంగిణి (తెలుగు) 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-30 టి. పుట్టుస్వామయ్య.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; రా॥ 8-0 నాగమ్మ కమల. సా॥ 6-0; రా॥ 8-45 యస్. యస్. రాజన్న పిళ్లై. రా॥ 10-0 రికార్డులు.

రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం.యస్.యం. రైల్వే 1944 సం॥ అక్టోబరునెల 1-వ తేదీ

బండ్లపేరు	బయలుదేరువేళ వచ్చువేళ
కలకత్తా మెయిలు	సా. 6 20 ఉ. 9 0
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ 8 20 రా 6 30
వాల్తేరు ప్యాసింజరు	ఉ. 9 35 ఉ. 11 30
,, ప్యాసింజరు	సా. 6 55 రా. 6 15
బొంబాయి మెయిలు	రా. 9 0 ఉ. 6 5
,, ఎక్స్‌ప్రెస్	ఉ. 7 45 రా 6 35
రేణిగుంట ప్యాసింజరు	ఉ. 9 50
బెంగ్లూరు మెయిలు	రా. 8 45 ఉ. 6 20
బెంగ్లూరుప్యాసింజరు	ఉ. 8 10 రా. 9 35
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 40 ఉ. 5 30
అరక్కోణం ప్యాసింజరు	సా. 5 50

సెంట్రల్ యస్. ఐ. రైల్వే

నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 8 15 ఉ. 6 35
మల-కొ. ఎక్స్‌ప్రెస్	రా. 7 25 ఉ. 7 15
ఎగ్మూరు	
ఇండోసిలోనుఎక్స్‌ప్రె	రా. 8 20 ఉ.7 50
తిరుచినాపల్లి ప్యా॥	ఉ. 8 0 సా. 7 10
మధురపాళ్చె-ప్యాసిం	రా 10 50 ఉ. 6 55
కార్డులైను	
తిరువేంద్రంఎక్స్‌ప్రెస్	రా. 7 30 ఉ. 7 5
బీచి	
కంజీవరంప్యాసింజరు	సా. 5 55 ఉ. 9 30



గృహరక్షణమును బలపరచుట

ప్రతినిమిషము లెక్కింపవలసిన దినములు

యుద్ధదినాలలో ఇది చేయవలసినపని ఇది చేయదగనిపని అనుమానయే లేదు. రాత్రిం బవళ్లలో భేదములేదు. కాలము చాలా ప్రచానమైనది. ఆహారమును, గోటువస్తువులను పరిశ్రమ కేంద్రములకు పంపవలెను తయారైన వస్తువులను అవసరమైన స్థలములకు పంపవలెను. ఇవన్నియు తగినంత స్వల్పకాలములో చేయవలెనన్న చిక్కులుగాని, ఆటంకములుగాని యుండరాదు.

ఇట్టి జాతీయోద్యమములో హార్లిక్స్ చాలా తోడ్పడును. దేశములో రోగిష్ఠి అన్నవారిపని ముగించుటకు ఆలస్యమగును. హార్లిక్స్ ఈ ఆలస్యములేకుండ జేయును. నిర్బలులుగానున్న రోగులను అచిరకాలములో పటుత్వమును, శక్తిని చేకూర్చుటలో హార్లిక్సు మించినదిలేదని దాక్తర్లు దానిగా ఎరుగుదురు. రోగి కాన్సాళ్లలోనే తన ఇంటిలో ప్రవేశించును. దీనిలోనున్న వస్తువులు తయారీవిధానములో కలుపబడినందున సులభముగా జీర్ణమగుటచేత, రుచిగా నుండుటచేత ఇది సరళముల పటుత్వమును వృద్ధిపరచి, సమస్తతత్వమును చేరవచ్చును.



హార్లిక్స్ ఇంతకుపూర్వము వలె యుదేవ్వగా లభించును. రోగులకు. మొదలు ఇవ్వవలెను. వాటిని మీకు కొరకి నప్పుడే వాడుకొనుడు.

ఆమ్లమును సరిచేయును
విరేచనబద్ధకమును
పోగొట్టును
మాంద్యమును తొలగించును

THANKS TO STANDARD'S
MILK OF MAGNESIA

STANDARD PHARMACEUTICAL WORKS LTD., CALCUTTA

మద్రాసుకు డిపో మేనేజరు: వి. పి. శివంగారు, 114, నైనియప్పనాయక్ వీధి. పి. టి., మదరాసు.

ధీరత్వమూర్తు డైమండ్ వర్క్సు
జన్నిన్ వజ్రములు
ఉన్నతమైన తయారీంపు.
యిన్‌వెంటర్స్:
చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి.

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు
"వివలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు యంతవరపినా సరే, అమాంతంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 నంబరములకు పైగా దాక్టర్లచే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగువేయడం మాని వెయ్యండి. నేటినుంచే వివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు గంపే పోస్టేజి ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, సైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందరు

కాంతరిడ్లైట్
తలనూనె
మేలయినతలనూనె. వెంట్రుకలకు మంచిటానిక్. దానిని వాడినచో చుండు, వెంట్రుకలు వలచనబడుట, అకాలముగా రలపెరయుట, ఆగును. తదితర తలచర్మము, వెంట్రుకల జబ్బులన్నిటిని పోగొట్టును.
BENGAL CHEMICAL
కలకత్తా :: దొంగాలు
మద్రాసు యేజంట్లు:
ఎస్. దేశాయిగౌండర్ & కంపెనీ,
41, బంగరుదీధి, మద్రాసు.

ప్రకృతిప్రసాదితము....

దట్టమైన కారడవినుండి ప్రకృతిప్రసాదితమైన చెక్కని కలపను కట్టెలు కొట్టువాడు సైకసం చేసుకుంటున్నాడు.

తరువాత, నేర్పరులైన శిల్పులు ఆ కలపను అనేక విధాలుగా వుపయోగిస్తున్నారు. ఒక దేశము యొక్క ఐశ్వర్యాభివృద్ధికి కలప, ప్రకృతి దత్తమైన అంగములలో నొకటి భారతదేశమున దైవందిన వర్ధమానమగు పరిశ్రమలకు కావలసిన అక్కరలను సమకూర్చుటయందు నేర్పరులైన చేతులలో గొడ్డలి ప్రముఖపాత్ర వహించును.

మద్రాసు రాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు వి. కనకయ్య చెట్టి అండ్ కో.,
105, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు.
మెసర్సు ఎం. సర్వపాలి, అండ్ కో.,
10. రంగుదాసవీధి, మద్రాసు.

AGRICO TOOLS
అగ్రికో పనిముట్లు.
నాణ్యతగల అండస్ట్రీల్ కంపెనీ లిమిటెడ్, (అగ్రికోడిపార్టుమెంటు,) గోజ్యూరివారిచే ప్రచురింపబడినది

మానవసేవయే మాధవసేవ

'రాష్ట్రైక్యమ నాయకులు రాయలసీమ వారిని కూడ గట్టుకోవాలి'

కడపజిల్లా సేవాసంఘ మహాసభలో ప్రముఖుల ప్రసంగాలు

ప్రొద్దుటూరు, జనవరి 16: కడపజిల్లా సేవాసంఘమహాసభ స్థానిక స్వరాజ్యాశ్రమంలో మొన్న ఆటమొన్న (14, 13 తేదీలలో) ఉత్సాహంగా జరిగింది. 500పైచిలుకు ప్రతినిధులు హాజరైనారు. శ్రీ బి. రామారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ప్రారంభోపన్యాసం

శ్రీ జి. హనుమంతుగారు మహాసభను ప్రారంభిస్తూ ఇట్లా అన్నారు:

ఈ సభ ఉద్దేశములనుగురించి కొలుగు మాటలు చెప్పదలచుకున్నాను.

హిందూధర్మశాస్త్రములో సంస్కరణకు అవకాశకత యున్నదని సంస్కరణవేత్తలును, సోదరీమణులును, జరిపిన ఆందోళనను బట్టి అస్పృశ్యతను చట్టముగా మార్చుటకంటే, ఒకే చట్టము ను నిర్మాణము చేయుట యుక్తమని తలచి, రావుకమిటీవారు ఒక చిత్తు చట్టము ను తయారుచేసిరి. ఇందులో స్త్రీలకు కొన్ని హక్కులు కలుగజేయబడినవి. ఇవి సర్వులు ఒప్పుకొనవలసినవిగానే వున్నవి. సనాతన ధర్మము అవలంబించుట మన కర్తవ్యమని తలచు కొందరు పెద్దలు హిందూధర్మశాస్త్రములో సంస్కరణములకు ఆస్పదము వేదని అంటున్నారు. ఈవిషయములో మీ రందరు మన సోదరీమణులకు మేలుగా వుండునట్టి అభిప్రాయములను వెల్లడిచేయవలసినది.

ఆంధ్రరాష్ట్రము

ఆంధ్రరాష్ట్రము ఫలించవలెనన్న, రాయలసీమ పరిస్థితులు అభివృద్ధికి గానిచో, కాజాలదు. అందుకు రాయలసీమ నష్టమభావనుండి తప్పించవలసి యున్నది. కనుక రాయలసీమలో నీటివసతులు కలిగించేపట్ల రాయలసీమ ఆంధ్రరాష్ట్రములో చేరుటకు తీవ్రమైన అడ్డంకి గాని అటజరిగి గాని పుట్టనేరదని నా అభిప్రాయము.

విద్యావిధానము

విద్యావిధానము సమయములో ఒక మాట మాత్రము చెప్పదలచుకొన్నాను. దేశములోని చేతి పరిశ్రమలను, గ్రామ పరిశ్రమలను, ఉద్ధరించవలసియున్నది. ఇదియు గాక ఈ పరిస్థితి యుగములో ఇతర దేశములలో వుండునట్టి యంత్ర పరిశ్రమలను మన దేశములో కూడ ప్రవేశపెట్టుటకు తగు సహకారిగా వుండునట్టి విద్యను మనము అవలంబించవలసియున్నది.

చేనేత పారిశ్రామికుల పరిస్థితి

మన దేశములో వస్త్రధారణ విషయములో చేనేత పరిశ్రమ అతి జరూరుగా నున్నది. గ్రామపునర్నిర్మాణ కార్యక్రమములో గాని, మన దేశ పురోగమన విషయములో గాని, చేనేత పరిశ్రమను గురించి తగు ఏర్పాటు బందోబస్తు చేయవలసియున్నది.

ఆయుర్వేదోద్ధరణం

ఇతర విషయములలో ముఖ్యముగా మనము గమనించవలసినది ఆయుర్వేదోద్ధరణము. ఇటీవల చెన్నపురిలో డాక్టరు మెహతాగారు మన దేశములోనుండు దీనస్థితిని తొలగించి ఆంగ్లేయ వైద్యవిధానము జనులకు అనుకూలముగ లేదు యనీ, అందువల్ల మన దేశములో అమలు కెట్టవలసిన వైద్యవిధానము ఆయుర్వేదమే గాని యితరము కాదని చెప్పిరి. మనము ఆయుర్వేద మందులవాడి ఆయుర్వేదమును వృద్ధిపొందించాలి. ఇది సేవాసంఘము. అన్నపూజల కన్నను, సోదరమానవులకు చేయు సేవ వల్లనే దేవునికి ప్రీతి. మానవసేవయే మాధవసేవ. కాబట్టి ప్రజలందరు తమ్మడోపతమ్ముడులుగా ఈ సంఘములో చేరి ఈ సంఘపు కార్యక్రమములను జయప్రదముగా కొనసాగింతురుగాక.

అధ్యక్షోపన్యాసం

తర్వాత అధ్యక్షులు శ్రీ బి. రామారెడ్డిగారు ఇట్లా ఉపన్యసించారు:

"సేవ" పేట మొట్టమొదటి పదము యిది యేయని నా యూహ. సేవయను పదము ఉచ్చారణకు మాత్రము బహుసరళముగ నుండును. కాని దాని నతరమలా నానవగాంలో చెట్టవలచుకొన్నపుడే ఆ రెండు ముక్కలలో నున్న కష్టము తెలియగలదు. మానవసేవయే మాధవసేవ యన్నారు. హరిజనసేవయే హరిసేవయని మహాత్ము లభిప్రాయపడుచున్నారు.

సంఘమనుమాటలో సంకుచితార్థమును తీసి, ఎవరిసంఘమునుచేరు బలపరచుకొనవలెనని పూనుకొన్నచో మలకలతలు బయలుదేరి సంఘమే కెడిపోవును. కాబట్టి, సంతమతభేదముల మూటగట్టి పైకి నేడు మణుగుల లాయిగట్టి బంగాళాఖాతములో బడవైచి సంఘసేవకై, భారతజనసంఘ సేవకై కంకణము కట్టుడు. పెద్దలసేవలు ప్రచారరూపముగను, సాక్షిరూపముగను సంఘసంస్కరణకై యథాశక్తి పాటుబడుచున్నారు అట్టి సంఘ సంస్కర్తలకు సహాయ మొనర్చుట మనవిధి.

హిందూలా సంస్కరణం

హిందూసంఘములో విధవా వివాహమును గూర్చియు పితృస్వామ్యమును నాశ్రయించి స్త్రీ సంతతికుండు హక్కును గూర్చియు సంఘమున కనుకూలించునటు లొక నివేదికను తయారుచేయుట ప్రభుత్వము వారు రావుకమిటీని నియోగించుటకు చేసిరి. కమిటీ యభిప్రాయము లేమియున? (1) భర్తృవిహీనయైనపుడు స్త్రీ పునర్వివాహమునకు హక్కు వుండవలెనియు, (2) పుత్రులకు వలెనే పుత్రికలకుకూడ కుటుంబపుత్తిలో సమాన హక్కుండవలెనియు (3) పుత్రికా పుత్రులకువలెనే, భార్యకుకూడా సమాన హక్కుండవలెనియూ ఇత్యాదులు.

పైవానిని ఖండించుచూ హిందూదేశమం దచ్చటచట, వీరాభిపతులు, సనాతనులు సభలజరిపి, తీర్మానము లొనర్చుచున్నారు. ఇట్టి మహత్తర విషయములో మహాత్మ గాంధిగా రెండుకోణాలు వహించినారు. ఇందు నా యభిప్రాయమేమన ఆజ్ఞానాంధకారములోనున్న స్త్రీలకు విజ్ఞానసేత్రము తెరువకనే, యెక్కువ్వుడి, ఈలాటి సంస్కరణల నొకదానిపై నొకటి తెచ్చిపెట్టినచో, వాని సంగి నాచరణలో పెట్టుకొను నింగిత జ్ఞానములేకపోవచ్చును. కావున సంఘ సంస్కర్తలు స్త్రీ పురోభివృద్ధికి మూలకందమును, విద్యావిధానములో చేయదగు మార్పులూనట్టి, తిరుపరి నెట్టి యాధునిక సంస్కరణ లూనట్టివిను, సోదరీమణులు వానిని అనుసరించి నాచరణలో పెట్టుకొన యోగ్యరాండ్రుగ నుందురు.

ఆంధ్ర రాష్ట్రము

భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతము వైన యీ ఆంధ్రరాష్ట్ర సమస్య బయలు చేరినది. చెన్నరాష్ట్రములో ఆంధ్రజిల్లా లన్నింటివరకు మన తెలుగుసోదరులుకండి పస్పష్టయిటు పోరాడుచు కొరవటు పట్టుపు" డకుచున్నారనియు, ప్రత్యేక కాంధ్రరాష్ట్రము లేక ఆంధ్రజిల్లాలనుండి వచ్చు ఆదాయ మంతయు, ఆజిల్లాల పురోభివృద్ధికి మాత్రమే వినియోగించుకొనవచ్చుననియు ఉద్దేశము. ఇంతలో "ప్రత్యేక కబలేమక్షి కాపాత్య" రాయలసీమ వాదము బయలు దేరినది. "నీవు నేర్పిన విద్యయే నిరాజాక్షు" అన్నట్లు రాయలసీమవారు లేమను చున్నారంటే అటు అవలలో నన్నాపుటే వారొక వేళ యుక్తిలో మాకంటె నొక చేయి మించినా, మేము కొంచె చెము "హుం" అన్నామంటే వెనుకంజయైనా వేయుదురు. బోకరింపుటతోనైనా మా పని కొంతవరకు సాగించుకో గలిగెదము. ఉత్తరాంధ్రులు, జిల్లులలో వారితో పాటే, బోకరింపులతో మాతో సమానులు" మేము మీతో చేతులు కలుపుటకంటే తమిళులతో కలియుటమేలు. వారితో వీరితో కలియుటెందులకు? మా రాయలసీమ నే ప్రత్యేకరాష్ట్రముగా చేయించుకొన్నచో నేవిక్కటులేవే, అని ఇకేమి సందుకొంకినది. ఘనతవహించిన గవర్నరుగారు, రాయలసీమవాసులు, ఆంధ్రరాష్ట్రమునకు వ్యతిరేకులగ నున్నారని, సర్-విజయాగారికి శ్రీముఖము నంపినారు. చూచితిరా విచారణలేని పరస్పర భిన్నాభిప్రాయములవలన ఫలితము. అనుమానమున కంతము లేదు. ఒకవేళ రాయలరాష్ట్రమే వచ్చునను కొనుడు. కడపజిల్లావాసులు, పైజిల్లాల వారితో మేము వెళ్లగించలేము. మేము నోరులేని వారము మా రక్షణకు బాధ్యులు లేకారు. మాకొక ప్రత్యేక రాష్ట్రము కావలెనన్న నెట్లుండునో యోచింపుడు. అన్నదమ్ములే కొన్ని కొన్ని విషయములలో ఈరకపు గసగసలు బయలుదేరినవి ఈరీతిగ నొకరినొకరు నమ్మక, వారిపొత్తు మాకువద్దు, వీ పొత్తు మాకువద్దు" "నన్నుముట్టుకోకు శూమాలకాకి" అనియున్నచో ప్రతిపల్లెర కాదు. ప్రతివ్యక్తికొక రాష్ట్రము గావలసివచ్చును కుత్సితబుద్ధులు కుత్సిత మార్గములు ఎటుజూచిన నున్నారు. మనలో మనమే, చిన్న చిన్న విషయములందే, ఇట్టి సంకుచితాభిప్రాయములం జూపుచు, తగుగుర్తుమ్మాయని పరాపైపు ప్రేమచూపు తెంగులకు? అదికాదు అనుసరణీయ మార్గము. తెలుగుబాస మాటలాడువారి కందరికొక రాష్ట్రముకావలె. తెలుగుబాస ఆ రాష్ట్రములో గాబభాష కావలెనని కదా, మొట్టమొదటి ఆశయము. ఇంతలోనే తెలుగురాష్ట్రములు రెండు కావలెనని పోరాటములా? ఏకాధికారిని పేరుగన్న రాయలరాష్ట్రములో జనించిన రాయలసీమ వాసులము పిరికివారమనియనుకొనుటెందులకు? రాయలసీమ వల్లాల వారందరి పేరుగ్రహముగ నుండవలెగాని, ఉత్తరాంధ్రులు మనపేరుకూడ గనుపజాలరు. మనలో నేరీయుత్సాహ పూరితులకు యోగ్యుడు? ముందు నవమ నాయకులు? శ్రీకూరగాపముగ, రాయలసీమాంధ్రులకు తిరుపతి నగరము కల్గి చుటకు దాక్షిణ్యము, ఉత్తరాంధ్రసోదరులపై మన్నది రాయలసీమ పురోభివృద్ధికి దారి చూపుతు గధ దా ప్రాజెక్టు, గండికోటప్రాజెక్టు త్వరలోనే ప్రారంభించుటకు తగు సహాయ మొనర్చి, రాయలసీమవాసుల కృతజ్ఞత బొందు. వారు మీకు కలిసి స్వరాంధ్ర రాష్ట్రసిద్ధికై పోరాడాలి.

అస్పృశ్యతా నివారణ

బ్రాహ్మణ-క్షత్రియ, వైశ్య, శూద్రులను ఈ నాలుగు వర్ణముల వారదు నొకవేళ నొప్పుకున్నను అస్పృశ్యులని నిలవబడు నీ పంచమవర్ణము పేరందు లేదే? ఎక్కడనుండి యూడిపడిన దీపంచమజాతి. ప్రకృతము భారతదేశ భాగ్యవిధాత యని పొగడబడుచున్న మహాత్మాజీ ఈవర్ణపు భాగ మంతరింపనిదే హిందూదేశమునకు స్వరాజ్య,స్వారాజ్యములు రెండును లేవని వాపోవుచున్నాడు. అర్థములేని అస్పృశ్యత యనుదాని మూలమున మన యుండబాయకుండ నుండదను, పదకొండు కోట్ల నిమ్నజాతులవారి, సాహిత్య, సాంఘిక భూతుల గోల్పోవ నీ సనాతన మతోద్ధారకులని భ్రమపడుచున్న, స్వార్థపరులు సాహసించుచున్నారే! మనలో సమానులను మనుష్యజాతిలోనే, నీ యస్పృశ్యతా వాతావరణ మెందులకు? మూలబడువైచిన, మూలగ్రంథముల బరిశీలింపుడు. వేదమత మెద్దియని తేల్చి నిర్ణయింప బూనుకొనుడు. పదకొండు కోట్ల భారతీయులను హిందూసంఘమునుండి పారద్రోలకుడు. భారతదేశ స్వాతంత్ర్యసిద్ధికి విఘ్నకారకులు కాకుండుడు.

విద్యావిధానము

అజ్ఞానాంధకారమునుండి ప్రజలు బయటపడవలెనన్న సద్విద్యాజ్యోతి సహాయ మొనర్చి పురోగమించుట కావున భాషానిషేధ రదులను పెద్దలను, ప్రభుత్వమువారును కలిసి విద్యావిధానములో తగుమార్పు కలుగజేసినచో గాని ప్రజాసంఘము లేమేట ప్రాథమిక విద్యకొరకై వెచ్చించు సొమ్ముంతియు బూడిదలోపోసిన పన్నీరగును.

వ్యవసాయము

హిందూదేశపు పురోభివృద్ధికి వెన్నెముకవంటివాడు రైతు. రైతులేనిదే రాజ్యములేదన నీతి ప్రభుత్వమువారనుసరించి, రైతుకూలీలకు కావలసిన సహాయము చేయబూనుకొనకున్నచో వారి చేతులారా, వారే దేశదారిద్ర్యమునకు మార్గము మాపినవలచ్చును అల్లాడుపల్లెలలో జరిగిన వ్యవసాయదారుల మహాసభలో నూహించిన రైతుల కవసరమగు నన్నివస్తువులను సహకార సంస్థలద్వారా వారి కందజేయుచూ అందులో నూహించినరీతి ధాన్యపు ధరల నిర్ణయించి గండికోట, నగిలేరు, గోదేరు చెయ్యేరు మున్నగు ప్రాజెక్టులను త్వరలో నాచరణలో పెట్టి, జలభారములనుగల్పించి పొలాలలో వ్యవసాయము నభివృద్ధి పరచి ప్రభుత్వము ప్రజాదరణ బడయుదురు గాక.

చేనేత పరిశ్రమ

మనుష్యునకు ప్రాణాధారమగు అన్నము వెనుక, మానసంరక్షణ మొనర్చు నవస్త్రము. మనజిల్లాలో దాదాపు 30,000 మగ్గములున్నట్లుచదా. వగ్గమునకు నలుగురు మనుష్యుల పని యవసరము. 30,000 మగ్గములు సాగించినచో సుమారు లక్ష ఇరవై వేల ప్రజలు సుఖజీవనము చేయగలుగుదురు. అంతేకాదు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, పిజారి మున్నగు దాదాపు పదిపదహారు వర్గములకు, జీవనాధారములు కల్గును. ఇంతమందికి జీవనాధారమును కల్గించుచు కావునే ఈ చేనేత పరిశ్రమను వృద్ధిపరచి, దేశదౌర్భాగ్యమును పారద్రోలుడని మహాత్మాజీ హెచ్చరించుచున్నాడు. ప్రభుత్వమువారి కుటీర పరిశ్రమకు తగు సహాయ మొనర్చి జిల్లాలో కొంతవరకు దారిద్ర్య పిశాచతాండవము నాపుదురని కోరిక.

రేమనింగు చట్టము

రేమనింగుచట్టము కొత్తగ అమలులోనికి వచ్చుటచే ప్రజల కందులోని విషయములు సరిగా నర్థముగాక అపటదట తప్పులాడుచున్నారు. ప్రజలకు దానియందు అనభిమతము కలుగువరకు తప్పుపడినపుడు ప్రజలను హెచ్చరించి విడుచుచుండిన బాగుండును. పల్లెటూర్లయందు వలెనే పట్టణములలో కూడ పాటకజనమున్నది. కావున పట్టణవాసుల కేర్పరచిన దినబత్తెము, అందలి పాటకజనమునకు చాలక, చాల కష్టపడుచున్నారు. కాబట్టి పట్టణవాసులకు పాటకజనకు పల్లెటూరి వారికవలెనే దినబత్తెపు పరిమితి నేర్పాటు చేసిన బాగుండును.

ఆయుర్వేదము

దేహారోగ్యముగ నున్నచేగాని, మనుజుడే కార్యము నుద్ఘటింప శక్తుడగాడు మనచేత కీర్తోన్నతిస్థితుల కనుకూలముగ నేర్పాటైనది ఆయుర్వేదవిద్య. ఆయుర్వేదవిద్యకు తగు ప్రోత్సాహమిచ్చి ఆదరించవలసిన బాధ్యత ప్రభుత్వమువారిపైనున్నది.

వ॥ గో॥ ధాన్యం ఉత్పత్తిదార్ల సభ

పశ్చిమగోదావరి జిల్లా రైతుసంఘ (రిజిస్టర్డ్) ప్రధాన కార్యదర్శి శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావుగారు ఇలా వ్రాస్తున్నారు.

ఈ నెల 18 వ తేదీన ఏలూరు తాలూకా పెదపాడులో పశ్చిమగోదావరిజిల్లా ధాన్యం ఉత్పత్తిదార్ల సభ జరుగును. దీనికి ఆచార్య రంగాగారు అధ్యక్షులు. రావు బహదూర్ కళ్ల చిత్తి అబ్బాయిగారు ప్రారంభకులు. కట్టూరు సుబ్బారావుగారు (ఎం. ఎల్. ఏ.) పతాకోత్సవం జరుపుతారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ గారపాటి వెంకటేశ్వరరావు ఎం. ఏ ఎల్. టి. ఏర్పాట్లన్నీ జరుగుగా జరుగుతున్నవి.

బెజవాడ మున్సిపల్ శానిటరీ మేస్త్రీల సభ

బెజవాడ, జనవరి 11: బెజవాడ మున్సిపల్ శానిటరీ మేస్త్రీల సంఘ జనరల్ బాడీ సమావేశం ఈ నెల 11 వ తేదీన ఇంచిపేట సూర్యాడీ సత్రములో సమావేశమై శానిటరీ మేస్త్రీలందరూ మున్సిపల్ అండ్ లోకల్ బోర్డులలో ఎంప్లాయీస్ యూనియన్ లో చేరదానికీ, తమను జవానులను పిలుస్తున్నందుకు విచారపడుతున్నామనీ, మేస్త్రీలని పిలవాలనీ ఏకగ్రీవంగా తీర్మానించారు. మేస్త్రీల జీతాలు రు 25 ల నుంచి రు 35 లకు పెంచవలసిందని ప్రభుత్వాన్ని కోరారు. శానిటరీ మేస్త్రీలు ఫీల్డ్ ఇన్స్పెక్టరు కావలా పందుకోవాలనే పద్ధతిని రద్దుచేయవలసిందని ఆరోగ్యశాఖ డైరెక్టరుగారిని కోరారు.

తీర్మానాలు

అనంతరం ఈ దిగువ తీర్మానాలు చేయడంలో సభ సమాప్తమైంది.

(1) ఈ సభ వారు రావుకమిటీవారు ప్రస్తుత మొనర్చిన కృషిని అభినందించిరి. హిందూ సోదరీమణుల హక్కులను స్థిరపరచవలెనని ప్రరోపించిరి. చట్టముపై కలిగిన దేశమునందలి భిన్నాభిప్రాయములను సమదృష్టితో గమనించి హిందూ స్త్రీలకు మేలొనగూర్తురని కమిటీపైన విశ్వాసమున్నదని ఏకగ్రీవముగా తీర్మానము చేసిరి.

(2) రాయలసీమ ఉత్తరాంధ్ర సోదరులిరువురు రాయలసీమ ఆర్థిక పురోభివృద్ధికై పాడుపడుదు వాగు పీకు చేయోడువాడోడుగా స్వీయ ఆంధ్రరాష్ట్రసిద్ధికై కృషిసల్పుదురని కోరుచున్నారు.

(3) ఆస్పృశ్యత యిస్పటికే చాల త్గ్గినదనియు, ఎచ్చటనైనా కనబడినచో హిందూ సోదరులు కట్టుబడలతో అణచివేతురని కోరుచున్నారు.

ఇటీవల నియమింపబడిన రాష్ట్రీయ యుద్ధానంతర కమిటీలో కడపమండలమునకు ప్రాతినిధ్యము నియ్యనందుకు ఈ సభవారు నిరసిస్తూ ఈ మండలమునకు ప్రాతినిధ్య మియ్యవలెనని ప్రభుత్వము వారిని కోరుచున్నాము.

వ్యవసాయపనిముట్లు, గానుగపిడీ, ఎరువులు గైరాలు సహకారసంస్థలద్వారా ప్రజలకందజేయు నేర్పాటుచేయవలెననియు, అల్లాడుపల్లెలో జరిగిన వ్యవసాయదారుల మహాసభలో నిర్ణయించినరీతి బరెపిపాణాలు 100 మద్రాసు సేర్లు పుట్టి 1 కి గ్రా 125 ల వంతున వెల్లారు పిసాణాలు గ్రా 115/ పిడికిటి పిసాములు రు 105/ జొన్నలు రు 125/ ఈ ధరల నిర్ణయించుట ధర్మమని, కిరోసెన్ నూనె పట్టణములకు వలె పల్లెలందును పంచవలెనని గండికోట మున్నగు ప్రాజెక్టులను త్వరలో ప్రారంభింప ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ప్రకృతిను చేనేత వస్త్రోత్పత్తిదారులకు లైసెన్సు సభ్యులకు ఇచ్చుచున్నారు. అనాదిగుండి చేనేత వృత్తియే జీవనముగా గలిగియు, ఇతరవృత్తులతో జీవించనివారికి మాత్రమే లైసెన్సు ఇవ్వవలెననితీర్మానించుచున్నారు. జనులుమడుగు ప్రొద్దుటూరులో చీరలమ్మగల లెక్కువగనుక జాతీనారతో ఎక్కువ అవసరమున్నది. ప్రతి లైసెన్సుదారుడూ మద్రాసునుపోయి తెచ్చుకొనుటలో ఎక్కువ యిబ్బందులున్నవి. పైరెడుగ్రామాలలో ఒకచోట యేర్పాటును నియమించి జాతీనార పంచవలెనని కోరుచున్నారు.

స్వయంపోషకత్వమొనర్చు కుటీర పరిశ్రమ సంయుక్త విద్యావిధానమును త్వరలో నాచరణకు తేవలెనని కోరుచున్నారు.

కాశీ విశ్వవిద్యాలయ, తంజావూరు గవర్నమెంటు పుస్తక భాండాగారము మున్నగు చోట్లనుండు సంస్కృతభాషలోని ఆయుర్వేద వైద్యగ్రంథములను తెలుగులోనికి తర్జుమాచేయుతురని ఆంధ్ర విశ్వవిద్యాలయమువారిని కోరుచున్నారు.

ప్రొద్దుటూరు తాలూకా పల్లెపోలు పొట్టు పొరంబోకు సాగిన పైకు పలమును రైతులకు ఈపాటి యిచ్చివేసి నందు ప్రభుత్వమువారు తమయిష్టానుసారముగా ఆ భూమిని ఉంచుకొందురని కోరుచున్నారు.

ఫారెస్టు పంచాయితీలు రద్దు చేయకూడదు

వావిలాల గోపాలకృష్ణయ్య గారిలా వ్రాస్తున్నారు:

ఫారెస్టుపంచాయతీలను రద్దుచేయ ప్రభుత్వం ఆలోచించుకున్నదని ఈనెల 7-వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటింపబడింది. ఇదిచాలా అన్యాయం.

ఆంధ్రప్రదేశంలో అడవి అధికారులదే పరిపాలనహక్కు అంతా. ఈ యిబ్బందులు యిప్పటికి తీరలేదు. ఈఇబ్బందులు సహించలేక ప్రజలుచేసిన ఆందోళనాఫలితంగా 1912 లో ఒకఫారెస్టు కమిటీనివేశాను. ఈ ఫారెస్టు కమిటీఫారెస్టు అధికారులకు గ్రామస్థులకు సంబంధం పిలైనంత త్గ్గించవలెనని సూచించింది. అందుకై రిజర్వుఫారెస్టులు రెండురకాలుగా విభజించి పస్రగ్రాసం, వంటచెరుకు, వ్యవసాయపరికరాలు లభించేవానిని ప్రత్యేకించి పంచాయతీ యాజమాన్యాని కివ్వాలనని సూచించారు.

పేటీలు తప్పలేదు

అటుతరువాత 1914 లో కొన్ని అడవులను ఫారెస్టు పంచాయతీలకు యిచ్చారు వాటిని ప్రజలు ఉపయోగించుకుంటూ ఇంకా అధికారాలు కావాలెనని, ఇంకా పంచాయతులసంఖ్య హెచ్చింపవలెనని, చేయుచూ వచ్చిన ఆందోళనఫలితముగాను, 1923 లో ప్రభుత్వం నియమించిన రిపోర్టు మెంటు కమిటీ సిఫారసుల ఫలితంగాను పస్రగ్రాసం, వంటచెరుకు యిచ్చే అడవులకు 'రైతీ' అడవులు అని పేరుపెట్టి అట్టి అడవులను ఫారెస్టు డిపార్టుమెంటునుండి ఫారెస్టు పంచాయతులకు యిచ్చారు. పంచాయితీ అధీనంలో ఉన్న ఉద్యోగస్థుల పెత్తనం వదలలేదు. ప్రతిదినం పేచీలు రెచ్చడం లేదు అందువై 1925 జూలై 1 వ తేదీ ప్రజలతో ఎక్కువ సంబంధం ఉంటే రెవిన్యూశాఖకు స్వాధీనపరిచి ఈ రైతీ ఫారెస్టులను రెవిన్యూ శాఖపనంచేశారు. పీటి అజమాయిషీ అంతా లాండ్ రెవిన్యూ కమీషనరుకు రెవిన్యూబోర్డుకు ఇచ్చారు.

ఈ పంచాయతీలు శాసన మూలకంగా కాకుండా బోర్డు స్టాండింగు ఆర్డరులప్రకారం నిర్మింపబడినవి అంటే శాసనబద్ధంకాకుండా కార్యవర్గశాఖవారిచే నిర్మింపబడినవి. వీటికిచ్చిన అధికారాలు, వోటర్ల అర్హతలు చాలాసంకుచితంగా ఉన్నవి.

యూనిట్లు

ప్రతి ఫారెస్టు పంచాయతీ ఆవరణకూడా కొన్ని ఆవుల యూనిట్లుగా నిర్ణయిస్తారు. ఆవు యూనిట్ అంటే 3 (మూడు) ఎకరాలు. ఈవిధంగా యూనిట్లు లెక్కించి ఆమొత్తం చెప్పించి ఆపవులను స్థిరంగా ఉండేందుకు అగ్రిమెంటుతీసికొని పంచాయతీకి స్వాధీనపరుస్తారు. వాచరు మొదలను నౌకరులను పంచాయతీ చేసుకోవలె. వారిపై అంత్యాధికారంమాత్రం పారెస్టుడిపార్టుమెంటువారికే ఉంటుంది.

ఫారెస్టుపంచాయతీకి వోటర్లు ఆపంచాయతీఆవరణలో చీట్లు తీసికొని మేతమేసే పసువుల యజమానులు. స్త్రీలు సభ్యులుగా నుండనర్హులేదు. అంతా అధికారం పంచాయతీసభ్యులు అధ్యక్షులహస్తగతం అయి ఉండటంవల్ల వారి నిరంకుశత్వం చలాయించడానికి అధికారులఅనుగ్రహంకు పాత్రులైన వారి రాజ్యంగా అమలుజరుగుతున్నది. అధికారాలు విస్తారంగా లేనందువల్ల రైతుకందరికి హక్కులేనందున పూర్తిరైతాంగ సేవ చేయలేకపోతున్నవి. అయినా రాష్ట్రంలో 3371 పంచాయతులు అమలుజరుగుతున్నవి. వోటింగుహక్కువిశాలంగా ఉండాలెనని పంచాయతీఆవరణలో పశువుగలిగిన ప్రతిరైతుకు ఓటుహక్కుండవలెనని, పంచాయతీలకు ఇంకా ఎక్కువ అధికారాలు యివ్వవలెనని రైతాంగం కోరుచున్నది.

రైతాంగం మేల్కొనాలి

ప్రజాస్వామ్యులకై పోరాటంసల్పే ఈ రోజులలో ఉన్న కొద్ది ప్రజాధికారాలను సంస్థలను రద్దుచేయడం అక్రమం. ప్రజాస్వామ్యసిద్ధాంతానికే విరుద్ధం. ఈ విషయం ఆంధ్రరైతాంగం అంతా మేల్కొనాలి.

(1) ఫారెస్టు పంచాయతీలు రద్దుచేయకూడదు.

(2) పంచాయతీలు శాసనబద్ధంచేయాలి.

(3) ఆప్రాంతంలో పసువుకలిగిన ప్రతివాడికి వోటు హక్కుండాలి.

(4) ఫారెస్టులోను, పంచాయతీఫారెస్టులలోను ఒకేవిధమగు రేటుండాలి.

(5) ఆవనిపుల్లరి రద్దుచేయాలి.

అని ఆందోళన చేయాలె. మద్రాసు రెవిన్యూబోర్డుకు మహాజరులద్వారా, తీర్మానాలద్వారా రైతాంగవాంఛను తెలియచేయాలె.

రైతుల ఇబ్బందులు

తెనాలి, జనవరి 12: ఈ మునిసిపల్ ప్రాంతములో రేమనింగు అమలులో నున్నది. ఇక్కడివారు పోయి రేమనింగు జీనిచోటనుండి ధాన్యము తెచ్చుకొనుటకు గాను ప్రభుత్వాధికారుల అనుమతి సంపాదించవలసివచ్చి ఇబ్బందులుపడుచున్నారు. రేమనింగు ఆఫీసు తాలూకా ఆఫీసుల చుట్టూ రైతులు గుంపులుపడి తిరుగుచున్నారు. పర్మిటు త్వరగా ఇచ్చునట్లు అధికారులు క్రిందిఉద్యోగస్తులకు ఉత్తర్వు చేయవలెనని రైతులు ఆందోళన చేయుచున్నారు.

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వక్కసంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఎదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిండ్లి, భూమి లేక ఆస్తివలని సుఖము, ఎవరితోనైనా గ్రొత్తస్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వక సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వక్ష ఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షచేయనవే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullander City.

మీవివేకము సదా లాభకరము



ఇతనివలె మీరు నిర్విచారంగా వుండటానికి యే లక్షాధికారో, జమీందారో అయివుండ నక్కరలేదు. ఇతడు మొదటినుండి కష్టపడి పనిచేసి పైకి వచ్చాడు. ఇపుడు వుద్యోగంనుంచి విరమించబోతున్నాడు. తనబిడ్డలు అలవాటుబడిన జీవనవిధానమును అదేవిధముగా కొనసాగింపగలననే ధైర్యము అతనికున్నది. తను ధనమార్జింపలేని రోజుల్లో బిడ్డలకు అన్నివిధాలా జరుగునట్లు అతడు వివేచనాపరుడై భీమాలో ధనము పెట్టుబడి పెట్టియున్నాడు.

నేషనల్

ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

అగ్ని, ప్రమాదములు, మోటార్, నౌకా, ఇతరత సాధారణ భీమాలకు

నేషనల్ ఫైర్ అండ్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

7, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా.

మద్రాసు బ్రాంచ్—నేషనల్ యిన్సూరెన్సు బిల్డింగు.

362, పాతవైనలజారోడ్, యెగ్మోరేడ్.

బ్రాంచీలు—బెంగుళూరు — మదురు.

ప్రభుత్వమే ధాన్యంకొని నిల్వచేయాలి

ధాన్యానికి కనీసధర నిర్ణయించాలి

బెజవాడ, జనవరి 14 : కృష్ణాజిల్లా ప్రజాహితసంఘంయొక్క కార్యవర్గసమావేశం 12 తేదీన బెజవాడలో శ్రీ రామమోహన లైబ్రరీ హాల్లో జరిగింది. డాక్టరు ఘంటసాల సీతారామశర్మగారు సమావేశానికి అధ్యక్షత వహించారు. ధాన్యం ధరల విషయంలో ప్రధాన కార్యదర్శిచే నివేదించబడిన మెమొరాండాన్ని సమావేశం వారు రంగీకరించారు. "ధాన్యం ధరల విషయంలో ఉత్పత్తిదారులైన రైతులకు చాల అన్యాయం జరుగుతోందనీ, కొనుగోలుదారులకిస్తున్న బియ్యపు ధరను బట్టి న్యాయంగా ధాన్యానికి కిట్టవలసిన ధరను రైతుకిచ్చుటలేదనీ, రైతులు తమ అవసరాలకుగాను పట్టకళ్ళాలలోనే ధాన్యాన్ని అమ్ముకొంటూండుట వల్ల మిల్లు యజమానులు తమ యిష్టవచ్చిన ధరలనిస్తున్నారనీ, ఇప్పటికప్పుడే మార్కెటులో ధర బస్తా 10 రూ. పడిపోయిందనీ ఈధరప్రకారం దామాయిషాను బియ్యపు ధరమాత్రం తగ్గలేదనీ, కాబట్టి ప్రభుత్వం వెంటనే జోక్యం కల్పించుకొని ధాన్యానికి కనీసధర నిర్ణయించాలనీ, మిల్లు యజమానులు విరివిగా కొనుచున్న ధాన్యం బాహుమార్కెటులోకి పోకుండా తగుచర్యలు తీసికోవలెననీ" మెమొరాండంలో సూచించబడింది. ఈ మెమొరాండంలోని విషయాలను ప్రభుత్వానికి నివేదించుటకుగాను శ్రీ కొల్లిపర రమణయ్యనాయుడు, పర్వతనేని వెంకటరత్నం, కాట్రగడ్డ నారాయణరావు (యు. యల్. ఏ.), కాట్రగడ్డ రాజగోపాలరావు, వి. వెంకట్రామ శాస్త్రి లను ఉపసంఘంగా నియమించారు.

ఆహారపరిస్థితిలో ఒడుదుడుకులు

కొరత పాటాల్లోనూ, రేషనింగు ప్రాంతాల్లోనూ ఆహారపరిస్థితిలో ఒడుదుడుకులు లేకుండటానికిగాను అవసరమైన ధాన్యాన్ని ప్రభుత్వమే కొని నిల్వచేయాలని కోరుతూ మరో తీర్మానం చేయబడింది. రేషనింగ్ ప్రాంతాల్లో సప్లయి చేస్తున్న బియ్యంలో కొత్తబియ్యమూ, నూకలు, జెముకులు కూడ ఎక్కువగా కలుస్తున్నాయనీ, అంచేత తినటానికి యోగ్యంగాలేదనీ, యీ బియ్యం తినటంవల్ల అనేక అనారోగ్యాలు వ్యాపించుటకూడ అవకాశం వుందనీ, కాబట్టి మంచిబియ్యము సప్లయి చేయించవలసినదనీ, మిల్లర్లు చేస్తున్న దగాను వెంటనే ఆపించవలసిందనీ ప్రభుత్వాన్ని కోరారు.

టోకువర్తకులను తొలగించాలి

రేషనింగుప్రాంతాల్లో మిలుకుజనానులకూ, చిలర వర్తకులకూ మధ్య టోకు వ్యాపారస్థుల సేర్పాటు చేయుటను గర్హిస్తూ, యీ వ్యాపారస్థులకు లాభకూర్చి పెట్టుటకై శేరుకు రెండుపైసల చొ॥ గర వెంచుట వల్ల పేద ప్రజల కిబ్బందిగా ఉంది కనకనూ, కట్టణాల్లో చిల్లర వర్తకులే సరాసరి మిల్లు వద్ద బియ్యం కొని తెచ్చుకొనుటానికి సౌకర్యమీయకుండ కనుకనూ ఈ టోకు వ్యాపారస్థుల పద్ధతిని వెంటనే తీసివేయు వలసి దని కూడ ప్రభుత్వాన్ని కోరారు. రేషనింగ్ ప్రాంతాల్లో కుంటి, గ్రుడ్డి మొదలగు వికలాంగులకు ఉచిత భోజనసౌకర్యాల నేర్పరచవలసిందని కూడ ప్రభుత్వాన్ని కోరారు.

తర్వాత జిల్లాలోని డైరీసేర్పు స్కీములను గురించి తీర్మానిస్తూ బుద్దేపూడి, పెదలంక, యలకుర్రు, పోలిరాజు, లాపల, చిన్నాయకోయ, ఒబుడ, వడ్లమన్నాడు, ఏనుగపోడు, గుడేరు వగైరా ప్రధాన స్కీములు నన్నిటినీ యీ సంవత్సరం పూర్తి చేయవలసిందనీ, పటమట పంపింగ్ స్కీమును కూడా మాగాని పాసుకై వెంటనే కాక్షన్ చేయించవలసిందనీ కూడ కోరారు జమీందారీ ప్రాంతాల్లో నెరవుల మరమ్మతు విషయంలో జమీందార్లు పూర్తి అశ్రద్ధచేస్తున్నందువల్ల ఆ కాపాడోస్పత్తికి చాలభంగం కల్గుతోందనీ, రైతులు తమ స్వంతఖర్చులపై మరమ్మతులు చేయించుకోటానికి పూనుకొన్నప్పటికీ జమీందార్ల గీకరించుట లేదనీ, కాబట్టి జిల్లాకలెక్టరుగారు వెంటనే జోక్యం కల్పించుకొని మదింపులు పూర్తయిన చెరువులనైనా త్రవ్వించు ఏర్పాట్లు చేయాలనీ మరో తీర్మానం అంగీకరించబడింది.

గుటూరు గోధుమల రేషను

14-1-45 నుండి బియ్యపు రేషను కొట్లు వారు బియ్యముతో చేరి ఒక దినము గోధుమలు, మిగతా ఆరు దినములు బియ్యపురేషను ప్రభుత్వపు ఉత్తరవు ప్రకారము యిచ్చుచున్నారు. గోధుమల ధర రూపాయకు అయిదుశేర్లు. బియ్యపుధరకంటే చౌక.

కర్రలు (వంటచెరుకు) రేషనింగ్ 10 వ తేదీ స్థానిక అధికారులు అమలులోకి పెట్టలేదు. ఇంకను రేషనుకార్డులు తయారు కాలేదట. ఒక రూపాయకు బియ్యమునకు నెలకు ½ మణుపు కర్రలు యిచ్చెదరట. ఇది యేమాత్రము చాలవు. ప్రజలకు ఎక్కువ యిబ్బంది కలుగచేయును. (స్వ. వి.)

వంశధార, పాడిగాం ప్రాజెక్టులు కట్టవలెను

విశాఖ రైతునాయకుల విజ్ఞప్తి

హరిపురం, జనవరి 11 : విశాఖపట్నం జిల్లా కిసాన్ కాంగ్రెసుసంఘం తరపున కిసాన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కొర్ల హరికృష్ణ చౌదరిగారు మద్రాసు రెవిన్యూబోర్డు మెంబరు డి. ఎ. ఇ. డిక్సన్ దొర, ఫామిన్ కమిషనర్ గారికి సోంపేట లో మెమొరాండము యిచ్చిరి. అందులో ముఖ్యంగా శెక్కలి, చీపురుపల్లి తాలూకాలలో అనేక గ్రామములందు పుభాలు గత సంవత్సరము కౌనదుమను పుభాలైన గ్రామములలో పదకొలములో వర్షములు రావందున పంటలు బాగా నష్టపోయినందు నను ప్రజలకు రైతులకు తినబడి పదార్థములకు చాలా యిబ్బందికలుగుచున్నదనీ, పీరికితను బడి పదార్థములు కొరకటకు తగిన యేర్పాటు చేయవలయుననియు, రైతులకు తక్కావిరుణములు విరివిగా యిప్పించవలెననియు ఎరువులు పుచితముగా వ్యవసాయదార్లకు సరఫరా చేయవలయుననియు, పోరంబోకులు, బంజరుధూములు కట్టాలకు ఇప్పించవలెననియు కోరిరి. ప్రస్తుతము మనిషి 1 కి 80 తులముల ధాన్యముగాని 40 తులములు బియ్యంగాని ఇవ్వబడుచుంచిన మేరకు రైతులకు చాలకున్నందున వారికి ఇచ్చుతను బడిగింజలు రేటు హెచ్చించవలయునని యును, ఫామిన్ వస్త్రకూలీలకు యిచ్చుటకుగాను యిప్పుడు నిర్ణయించిన రేటు చాలా తక్కువగా నున్నందున దానిని హెచ్చించవలెనని యిందు కోరి.

ఉత్తర విశాఖ జిల్లాలో ముఖ్యంగా కోస్తా గ్రామములందు బర్మా కొండిశీకులు విశేషముగా యున్నారు: వారు ఖామపీకి తులై చాల యిబ్బందుల పడుచున్నారు. వారికిగాను పెట్టిన ఖామనివారణ పనుల వలన వారికివచ్చు రాబడి యేమిన్నీ చాలకున్నది అందులోను కొండిశీకులపై ఆధారపడినవారికి అందరికినీ పుచిత భోజనశాలలలో ఆహారము పెట్టుటలేదు. గనుక వారి ఆదరికి భోజనము పెట్టే యేర్పాటు చేయవలెననియు, ఖామపనులకు యిచ్చు కూలిరేట్లు చాలతక్కువగా యున్నందున హెచ్చించవలెనని తెల్పిరి.

ఉచిత భోజనశాలలు అన్నితాలూకాలయందు వెంటనే నెలకొల్పుచు రోగములచే బాధపడుచుండు ప్రజలకు తగిన చికిత్స సౌకర్యములు చేయవలెనని కోరిరి.

ఖామనివారణ పనుల క్రింద ఒక్కరోడ్లువేయించుటయేగాక, సోంపేట తాలూకాలో పాడిగాం ప్రాజెక్టును పెక్కలి తాలూకాలో వరహాలగడ్డ, దేశబట్టి, వీరభద్రాపురంగెడ్డ, మిళియాపుట్టి ప్రాజెక్టు, పళిగా ప్రాజెక్టు మొదలగు నీటి సరఫరా పనులనుకూడా ప్రారంభించి శాశ్వతముగా ఖామనివారణ యీ ఉ॥ జిల్లాలో చేయించవలెనని కోరిరి.

ఉ॥ వి॥ లో నూలు సరఫరా సక్రమంగా లేనందున చేనేత పారిశ్రామికులకు పనులు లేకుండా యైనది గనక వారికి పనులు కల్పించులాగున నూలు సక్రమంగా సరఫరా చేయించకోరుచున్నామని తెలిపిరి.

కమిషనరుగారు సావధానముగా అన్ని విషయములను విని రి.

ఆంధ్రచారిత్రిక సమావేశము

ఆంధ్రచారిత్రిక సమావేశము 27-1-45 వ తేదీనుండి మూడురోజులు అనంతపురం జిల్లా పేనుకొండలోనూ, హిందూపురం నేవామందిరములోనూ జరుగును. 27-1-45 వ తేదీన నే శ్రీ కృష్ణదేవరాయ వర్ధంతిరూపక పెనుకొండ హైస్కూలులో జరుగును. శ్రీయుతులు కల్లూరి సుబ్బారావు, నీలం సంజీవరెడ్డి, పైడి లక్ష్మయ్య, బి. వెంకటరెడ్డి మొదలగు వారు ఆహ్వానసంఘముగా నేర్పడినారు.

ఇక్కడి మిలిటరీ సెంటరు క్యాంపైను ఇఫ్రాను ప్రతినెలా సుమారు రూ 100 లకు పైగా నిచ్చుచున్నారు. లీపు కమిటీవారు ఈ మాసములోగ దీనవారికి సుష్టు లిచ్చుటకు ఏర్పాటు చేయుచున్నారు. ప్లేగువల్ల యి తేవరకు 177 మంది బాధపడి అందులో 117 మంది చనిపోయిరి. కొద్దిరోజులనుండి యేంగాటికేసులు రాలేదు. పల్లెలలో మాత్రము ఎలుకలుపడుటము, మనుష్యులకు తగలడము జరుగుచున్నది.

మదరాసు విద్యాశాఖ డైరెక్టరుగా నుండి అకాలముగా అకస్మాత్తుగా మరణించిన స్టాంగారి మృతికి తమ సంతాపమును వెలిబుచ్చుచు స్థానిక హైస్కూలు ఉపాధ్యాయులు తీర్మానించిరి.

సానుభూతి సభలు

చాలాకాలం డోర్నకల్ విషయుగా నుండి, ఇటీవల పరమపదించిన ఆజరయ్యగారి కుటుంబానికి సానుభూతి తెలుపుటకుగాను స్థానిక దేశీయ క్రైస్తవులు, విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలవారు సభలు జరిపారు. విషయగారు 150 మంది విద్యార్థులకు సహాయపడు వసతిగృహాన్నీ, పాఠశాలకు కొన్ని కట్టడాలూ కట్టించారనీ, వారు అసమాన ప్రతిభావంతులనీ పలువురు ఉపన్యసించారు.

తెనాలిలో నారాయణదాస్ త్యాగరాజు స్మారక ఉత్సవాలసందర్భంలో జరిగిన పూరేగింపు దృశ్యం

మాచ్‌ఖండు ప్రాజెక్టు

కటకం సభలో ఒడంబడిక కుదిరినదా?

మదరాసు, జనవరి 16 : కటకంలో 8, 9 తేదీలందు జరిగిన మాచ్‌ఖండు ప్రాజెక్టును గూర్చి ప్రభుత్వ ప్రతినిధుల సభాఫలితములు గూర్చి మదరాసు అడ్వయిజరుటి ఆఫీసుగారు ఏమియు చెప్పనిరాకరించిరి. సభా వ్యవహారములు అతిరహస్యముగ నుంచుటకు ఉభయపక్షాలవారు అంగీకరించినందున తా నేమియు చెప్పజాలనని మా ప్రతినిధి వారు జబాబుచెప్పిరి.

కటకం సభ వివరాలు

కటకం, జనవరి 11 : డుమూ జలపాతం హైడ్రో ఎలక్ట్రిక్ స్కీముగూర్చి ఒడంబడిక కుదిరిందనియు, మదరాసు ప్రభుత్వ ప్రతినిధి ఆఫీసుగారు దానికి తమ ప్రభుత్వ గీకారమును బడసిన పిమ్మట ఒరిస్సా ప్రభుత్వానికి తెలిపిన పిమ్మట అధికార రీత్యా ప్రకటన వెలువడునని యును తెలియుచున్నది. (యు. ప్రె)

కటకం, జనవరి 11 : డుమూ ప్రాజక్టుగూర్చి కటకంసభ మొదట మూడు రోజులు జరుగునను కున్నది రెండురోజులతోనే ముగిసెను అట్లా ముగియుటకు కారణం ఒడంబడిక కుదురుటయని కొందరనుకొనుచున్నారు. కుదరలేదు గనుకనే సభ త్వరగా ముగిసిందని వేరొక పక్షంవారనుకొంటున్నారు. ప్రభుత్వధర్మకులవారు దేని అవు నలేదు, కాదనలేదు. మాచ్‌ఖండువంటి ఉభయ రాష్ట్రాలకు మధ్యగానుంది కనుక, ఒరిస్సా ప్రభుత్వ మిపుడీ ప్రాజక్టు వెంటనే జరుపనియ్యకొనుటకు దీనచో, మదరాసుప్రభుత్వం ప్రారంభించుటకు సర్వం సిద్ధం చేసుకొనియున్నదనును, అదివర కనుకున్న ప్రకారం ఒడబడిక కుదిరే సూచన లనుపడనందునను, చివరకు ఇండియా ప్రభుత్వం వారి పరిష్కారాన్ని (ఆర్బిట్రేషను) మదరాసు ప్రభుత్వంవారు కోరవలసి యుండునని, యిచట విషయజ్ఞులు భావించుచున్నారు. (ఒ వి)

బియ్యంధర పెరగదు

రాష్ట్రీయ ఆహారసలహా సంఘం 10 వ తేదీన అధ్యక్షులు ఎస్. వి రామమూర్తిగారి అధ్యక్షతను జరిగినపుడు దత్తమండలములందు జొన్నకొర్ర వగైరాలవంటి స్థితి సంతృప్తికరంగా నుందని సివిలుసప్లయిను కమిషనరుగారు తెలిపిరి. సర్కారులలో ధాన్యసేకరణ సంతృప్తికరంగా లేదని రామలింగ చెట్టిగారంటే, కోతలయి క్రొత్తపంట వచ్చినాక సంతృప్తికరంగా నుండునని అధ్యక్షులు తెలిపిరి. మొదటిరకం బియ్యం ధర కొద్దిగా యిటీవలనే పెంచబడెను. కనుక యికముందు పెంచబడదని చెప్పిరి. మలబారులో బియ్యం రేషను ప్రతి ఒక కిడినానికి 1 పౌను చొ॥ న పెంచుటకు వీలులేదు కాని, చాలని కొటికి గోధుమలు పంపించబడునని.

కార్మిక మహాసభ

అఖిలభారత కార్మిక మహాసభ 21 వ సమావేశము 18 వ తేదీన, ప్రతినిధుల సమావేశము పార్కుటవున పెమొరియలు హాలునందు, మహాసభ పెద బూరులో ప్రారంభమగును. బంజాబునుండి తదితర చోట్లనుండి అపుడే ప్రతినిధులు వచ్చుచున్నారు.

నిరంద్రాబాదును మళ్ళీ నిజాంకిచ్చే యేర్పాట్లు

దక్షిణ హైద్రాబాద్, జనవరి 14 : నిరంద్రాబాదును మళ్ళీ మ. ఘ. వ. నిజాం వారి ప్రభుత్వానికి ఇచ్చివేసే ఏర్పాటు పూర్తికావస్తున్నట్టు రూఢిగా తెలుస్తోంది. ఇది ఈ ధనగా జరుగడానికి ప్రస్తుతం హైద్రాబాద్‌లో బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధిగా ఉంటున్న సర్ ఆర్థరు లోథియన్ కృషి కొంతగుంకూడా తెలుస్తోంది.

శ్రీ కొత్తపల్లి రామమూర్తిగారు

అధ్యక్షులు శ్రీ రామమూర్తిగారు 15 ఉదయం మదరాసువిడచి రాజమండ్రి వెళ్లిరి. అటనుండి కాకినాడ, విజయనగరంబోయి, తిరిగి 22 వ తేదీన వస్తారు.

రాష్ట్రవార్తలు

జనవరి 13 న విలందు పోలవరం గ్రామములో భూపతిరాజు సూర్యనారాయణరాజుగారు గ్రామస్థులందరికిని అన్నసంతర్పణ చేసిరి.

శ్రీ మధునాపంతుల సత్యనారాయణగారు తాము రచించిన ఆంధ్రరచయితలు, అను గ్రంథమును వారి మాతామహులగు రాజవైద్య శ్రీ ఆకొండి రామమూర్తిగారికి కృతిచిచ్చిరి. శ్రీ సూర్యనారాయణరాజుగారు గ్రంథకర్తకు 116 రూపాయలు కాశ్మీరశాలువలు ఇచ్చి బహూకరించిరి.

బర్మా కొండిశీక రక్షణసంఘం అధికారులు ఉత్తర విశాఖ బర్మా కొండిశీకుల తరపున ప్రభుత్వపు రివిన్యూబోర్డు మెంబరు డిక్సన్‌గారికి జనవరి 12 వ కంటిలి మకొండలో శ్రీకాకుళం డివిజన్ సబ్‌కలెక్టరు సమక్షమున దృంచి కొండిశీకుల ఇబ్బందులు తెలిపి మెమొరాండం దాఖలు చేసిరి. డిక్సన్‌గారు సావధానముగ విని వీలువెంబడి ఆలోచించెదమనిరి.

అ. భా. కళింగజన సమావేశము

అఖిలభారత కళింగజన సాధారణ సభ్య సమావేశము విశాఖపట్నంజిల్లా లింగాలవల్స గ్రామములో జనవరి 7 తేదీన జరిగెను. సభలో కార్యనిర్వాహక వర్గము నెన్నుకొనిరి.

మహాసభాధ్యక్షుడు సంఘ సంస్కరణను గురించి ఉపన్యసించెను.

సంఘ శ్రేయోభివృద్ధికై తీర్మానములు కావించిరి.

ఒంగోలు తాలూకా ఆయుర్వేద సభ

ఒంగోలుతాలూకా ఆయుర్వేద వైద్య సంఘ ద్వితీయ వార్షికోత్సవము జనవరి 12 వ శ్రీ మలులకు విశ్వేశ్వర శాస్త్రిగారి అధ్యక్షతను ఒంగోలులో జరిగెను.

ఆయుర్వేద స్థితినిగురించియు అభివృద్ధి గురించియు సభలో ఉపన్యసించిరి. కొత్త ఎన్నికలు జరిగినవి.

కీ॥ శే॥ న శింగోలు కృష్ణారావుగారు రచించిన ఒంగోలురాజుల చరిత్ర, అను నాటకము జనవరి 12 వ ఒంగోలులో ప్రదర్శించిరి. ఒంగోలు రాజుల ప్రతిభ మరల జ్ఞాపకము వచ్చినది.

జనవరి 11 వ ఒంగోలుకు సమీపమున నున్న పేర్నమట్ట గ్రామములో 45 సంవత్సరముల ప్రాయమువాడు మరణించెను. బస్సుక్రిందపడెనో బండిక్రిందపడెనో తెలియదు. పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు. పరీక్షకొరకు శవమును గవర్నమెంటు ఆస్పత్రికి చేర్చిరి.

ప్రజాపరిషత్ పార్టీకి చెందిన కోర్ కమిటీ అనువారిద్దరిని ప్రజాకర్షకులు మంత్రులుగా కాంగ్రెసువారు తీసుకున్నారు.

కేసరి పాఠశాల

కేసరి పాఠశాల కార్యవర్గం వారు శ్రీ॥ బి. సోమయ్యగారి అధ్యక్షతన సమావేశమై, పాఠశాలకు డా॥ కె. ఎన్. కేసరిగారు యిచ్చిన రూ 50,000 దానమును, వారి భార్య పేరన కనకమ్మ స్కాలర్‌షిపులకుగాను సాలినా యిచ్చిన రూ 1200 లను కృతజ్ఞతతో స్వీకరించిరి.

రాష్ట్రీయ సహకార బ్యాంకు సన్నికలు

చెన్నరాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ రామలింగచెట్టిగారి అధ్యక్షతను గత ఆదివారం జరిగిన సామాన్య సభ్య సమావేశంలో బ్యాంకు పరిపాలక వర్గానికి ఈ క్రింది వారు డైరెక్టర్లుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ ఎస్. పి. బి. పట్టాభిరామారావు (కపిలేశ్వరపురం కుమార జమీందారు), రా॥ బా॥ టి. ఎం. చిన్నయ్యపిళ్లై (హిందూ ధర్మాదాయాల బోర్డు అధ్యక్షులు), శ్రీ తిరువళ్లకు మొదలియార్, శ్రీ వడగల్లు కోదండరామరెడ్డి, శ్రీ ఒ. ఎ నారాయణస్వామి అయ్యర్ గారలు.

శ్రీ రాజాజీ ప్రభుత్వం 1945-49 వరకు పని చేస్తుంది.

అయిరోపాఖండ ఆర్థికవేత్త మరణం

జర్మనీకి అనేక సలహాలు యిచ్చాడు

లండను, జనవరి 15 : ప్రొఫెసరు స్టాన్ రస్సెల్ అనే గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త గతరాత్రి జోహెన్‌బెర్గు ఆస్పత్రిలో మరణించాడని స్వీడెను రేడియో ప్రకటించింది.

ఇతడు అయిరోపాఖండములోని అనేక రాజ్యాలకు ఆర్థిక వ్యవహారములలో అనధికారిగానే ఉండి అనేక పర్యాయములు సలహాలు యిచ్చియున్నాడు.

ఈ మహా సంగ్రామానికి జర్మనీ దిగినట్లయితే ఆర్థికంగా చాలా దురవస్థపాలవుతుందని ఇతడు జర్మనీ ప్రభుత్వానికి సలహా యిచ్చాడు.

కైయిజరు చక్రవర్తి ఉత్తరువు చేసిన ప్రకారంగా ఇతడు జర్మనీయొక్క ఆర్థికసామర్థ్యాభివృద్ధికై సలహాలను క్రోడీకరిస్తూ ఒక నివేదికను తయారుచేసియుండెను. ఆ నివేదికలోని సలహాలను జర్మనీప్రభుత్వం అనుసరించకపోతే దెబ్బతినగలదని ఇతడు 1916 సం॥ లో జర్మను ప్రభుత్వాన్ని హెచ్చరించియున్నాడు. అనేక ప్రభుత్వాలకు ఇతడు ఆర్థిక వ్యవహారాల్లో సలహాయిచ్చి, కోట్లకొలది పౌనుల నష్టంరాకుండా నివారింపగలిగెను.

జెయిలు విడుదలలు

అజ్మీరు - మెర్వారా కాంగ్రెసుసంఘ మాజీ అధ్యక్షులను పండిత హరిభాయ్ ఉపాధ్యాయగారు అజ్మీరు సెంట్రల్ జెయిలునుండి బేషరతుగా విడుదల కాబడిరి. వీరు పండిత నెహ్రూ స్వీయ చరిత్రను, డా॥ పట్టాభిగారి కాంగ్రెసు చరిత్రను హిందీలోనికి అనువదించియుండిరి. 1942 సం॥ ఆగస్టునుండే వీరు సెక్యూరిటీ ఖైదీగా నున్నారు.

తులసీదాసు జాదవ్‌గారి విడుదల

పూనా, జనవరి 12 : పోలాపూరు జిల్లా కాంగ్రెస్ ప్రముఖులగు తులసీదాసు జాదవ్ ఎమ్ ఎల్. ఏ గారు ఎర్వాడా సెంట్రల్ జెయిలునుండి బేషరతుగా విడుదల కాబడిరి. వీరు 1942 సం॥ ఆగస్టు 9 తేదీనుండి డిటెన్యూగా నుండిరి.

నాగపూరు ఖైదీల విడుదల

నాగపూరు, జనవరి 13 : రాష్ట్రీయ సందర్శి విధ చెరసాలలలో బంధింపబడియుండిన 16 మంది సెక్యూరిటీఖైదీలు నేడు విడుదల కాబడి, వీరిలో 7 గురు నాగపూరు జెయిలునుండి విడుదల కాబడిరి.

ఫార్వర్డుబ్లాకు అధ్యక్షుని విడుదల

మీరాట్, జనవరి 10 : ప్రముఖ కాంగ్రెసు వాదియు, ఫార్వర్డుబ్లాకు అధ్యక్షుడు నగు పండిత జయరామ్ శర్మగారు బెరేలీ సెంట్రలు జెయిలునుండి విడుదలకాబడిరి. శర్మగారిని 1939 సం॥ లో అరెస్టుచేసి 1½ సంవత్సరములు కఠిన శిక్ష విధించియుండిరి. తరువాత ఆయనను డిటెన్షనులో నుంచిరి.

పండిత భారతీయ విడుదల

బేలీ, జనవరి 12 : 1942 సం॥ ఆగస్టునుండి డిటెన్యూగానున్న పండిత దేవనారాయణ భారతీయ ఎమ్ ఎల్. ఏ. (సం॥ రా॥ ములు) ఇజ్జత్‌నగరు సెంట్రల్ జెయిలునుండి విడుదల కాబడిరి.

అసఫ్‌పూరు ఆశ్రమాధిపతియు 1942 సం॥ ఆగస్టు ఉద్యమము డిటెన్యూలో నున్నట్టి శ్రీ ప్రభుదాస్ గాంధిగారు జిల్లా జెయిలునుండి విడుదల కాబడిరి.



పడిసెభారం, గొంతునొప్పితో సామాన్యదగ్గు ప్రారంభమవుతుంది. దానిని అశ్రద్ధచేసినచో రొమ్ముపడిశెము, ఉబ్బసము, చివరకు క్షయ, ఇటువంటి ప్రమాదకరమైన వ్యాధులలోకి దింపవచ్చును. అప్పటికప్పుడే దానికి చికిత్సచేసి నిర్మూలించిన ఒక జీవితం రక్షింపబడవచ్చును.

గ్లికొడిన్ టెర్ప్ వసాకా సామాన్య దగ్గుకు యోగ్యమైన ఔషధముగా డాక్టర్ల చేత ఎన్నబడి సిఫారసు చేయబడుచున్నది. దానిలోవున్న ప్రశస్తమైన మూలికలు దగ్గు మూలస్థానమును ప్రవేశించి అచ్చటి దోషమును తొలగించి దగ్గును పూర్తిగా నివారించు శక్తి గలవి.

ప్రమాదకరమైన వ్యాధి లక్షణములున్నప్పుడు మీ డాక్టరు సలహా తీసుకొండి.

గ్లికొడిన్ టెర్ప్ వసాకా
దగ్గును వుపశమించి, నివారించును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ, లిమిటెడ్, బరోడా

AL. 257—TL.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్‌డిస్ట్రిబ్యూటర్లు:
అలెంబిక్ డిస్ట్రిబ్యూటింగు యేజన్సీ (మద్రాసు)
154, నైనియప్పనాయక్ వీధి, పి. టి. మదరాసు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే రేట్ల హెచ్చింపు

బి-ఎన్-రైల్వే స్టేషనులనుండియున్నూ వాటిమీదుగానున్న ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే స్టేషనులకును వాటిమీదుగానున్నూ, దిగువ పేర్కొనబడిన సామానుల రవాణాకు, ప్రస్తుతము అమలులోనున్న స్పెషల్ రేట్లు, 1945 జనవరి 15-వ తేదీనుండి హెచ్చింపబడును.

గోనెలు
యినుము, ఉక్కు డివిజనులు ఎ అండ్ బి
కాగితము

ఎం అండ్ ఎస్. ఎం. రైల్వే స్టేషనుల మధ్యను, ఎం అండ్ ఎస్. ఎం. రైల్వే స్టేషనుల నుండి యితర రైల్వేల స్టేషనులకును వాటిమీదుగా నున్నూ దిగువ తెలిపిన సామానుల రవాణాకు ప్రస్తుతము అమలులోనున్న స్పెషల్ రేట్లు 1945 ఫిబ్రవరి 1-వ తేదీ మొదట హెచ్చింపబడును.

గోనెలు
చర్మము, చర్మపు సామానులు
కాగితము

పూర్తి వివరములకై దిగువ సంకేతముదానికి వ్రాసి తెలిసికొనవచ్చును.

మద్రాసు, 12-1-1945. } టి. స్టీఫెన్సన్, చీఫ్ కమర్షియల్ మేనేజరు.

ప్రభుత్వపు హామీతో లాభదాయకంగా వుండేది ఇదే!



నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేటులలో ఖరీదు ఒక్కొక్కటి 10 రూపాయలు 12 సంవత్సరాలలో ఒక్కొక్క సర్టిఫికేటు విలువ 15 రూపాయలకు పెరుగుతుంది అంటే, నూటికి సంవత్సరానికి 4⅙ రూపాయలయింది. కాబట్టి, ఇప్పుడు 1000 రూపాయలు పిట్టలో పెట్టబడి పెట్టినట్లయితే, 12 సంవత్సరాలకు తిరిగి 1500 రూపాయలు వస్తాయి. ఇంతకాలంకూడా మీడబ్బు అతిభద్రంగా వుంటుంది.

3 సంవత్సరాల తర్వాత వీటిని డబ్బులోకి మార్చుకొనవచ్చు.

ప్రభుత్వ అనుమతివున్న ఆఫరయిన్డ ఏజంటులకద్దగాని, సేవింగ్స్ బ్యూరోలలోగాని, పోస్టాఫీసులలోగాని వీటిని కొనవచ్చును.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేటులను కొనండి

IG AAA 1243

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras